



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 42 పేజీలు :12+12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 19 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 42 PAGES :12 +12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 19 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

### ఎంఐటీ నిపుణుడి హెచ్చరిక

- ఏఐని మంచి, చెడు రెండింటికీ వాడొచ్చన్న ఎంఐటీ నిపుణుడు నీల్ థాంప్సన్
- ఏఐ ఎప్పుడూ 100 శాతం కచ్చితమైనది కాదని వ్యాఖ్య
- యుద్ధాల్లో ఏఐ వాడకంపై నియంత్రణ లేకపోతే పెను ముప్పు తప్పదని హెచ్చరిక




వివరాలు 2లో..

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

- రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామన్న నారాయణ
- సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల నష్టం వస్తోందన్న వెల్లడి
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అభివృద్ధి ఆగిపోయిందని విమర్శ



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక ప్రకటన చేశారు. పట్టణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రహదారుల నిర్మాణానికి తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.న్యూ ఆర్టీసీ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి మంత్రి నారాయణ 'స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటాను చెల్లించకపోవడం వల్లే అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయని

వివరాలు 2లో..



## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది


- ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్
- ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా
- యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం
- సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు
- ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్
- పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య

వివరాలు 2లో..

### మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు

## మౌనంగా ఉంటే ఎలా?

- జగన్ కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వంపై జరుగుతున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాలని సూచన
- మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా స్పందించాలని స్పష్టం
- జోగి రమేశ్ పై చట్టం తనపని తాను చేసుకుపోతుందన్న సీఎం
- విశాఖకు గూగుల్ రావడంపై చంద్రబాబుకు నేతల అభినందనలు



పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని పార్టీ శ్రేణులన్నీ కలిసికట్టుగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. మంత్రులు స్పందిస్తున్నారు కదా అని పార్టీ నేతలు మిన్నకుండిపోతే సరిపోదని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం అమరావతిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై జగన్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించాలని చంద్రబాబు సూచించారు. "ప్రభుత్వంపై జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడంలో మంత్రులతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పనిచేయాలి. జగన్ చేస్తున్న అబద్ధాలను మీడియా ముఖంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది" అని ఆయన నేతలకు ఉద్బోధించారు.ఇదే సమావేశంలో మాజీ మంత్రి జోగి రమేశ్ పై నమోదైన మద్యం కుంభకోణం కేసు ప్రస్తావనకు వచ్చింది. ఆయనను ఇంకా ఎందుకు అరెస్ట్ చేయలేదని కొందరు

వివరాలు 2లో..

## పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు.. ఎంతో చేసినా నోబెల్ రాలేదు



- పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ వివాదాన్ని సులువుగా పరిష్కరిస్తానన్న ట్రంప్
- ఇప్పటికే ఎనిమిది యుద్ధాలు ఆపేశానని వెల్లడి
- భారత్-పాక్ మధ్య శాంతి నెలకొల్పింది కూడా తానేనని పునరుద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికే ఎనిమిది యుద్ధాలను పరిష్కరిం చానని, ఇప్పుడు పాకిస్థాన్–ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న వివాదాన్ని పరిష్కరించడమే తన తదుపరి లక్ష్యమని ఆయన ప్రకటించారు.

వివరాలు 2లో..

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

- లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శించిన కేంద్రమంత్రి
- ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనన్న రాజ్‌నాథ్ సింగ్
- భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను

వివరాలు 2లో..



## దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

### పార్టీ నేతలకు హీరో విజయ్ ఆదేశం

- ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని టీవీకే నిర్ణయం
- కరూర్ తొక్కిసలాట మృతులకు నివాళిగా ఈ పిలుపు
- పార్టీ శ్రేణులు ఎవరూ సంబరాలు జరుపుకోవద్దని కోరిన విజయ్
- గత నెలలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది దుర్మరణం
- ప్రస్తుతం ఈ ఘటనపై సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ విచారణ
- మృతుల కుటుంబాలకు విజయ్ రూ. 20 లక్షల పరిహారం ప్రకటన

పెన్ పవర్ డెస్క్:నటుడు, రాజకీయ నాయకుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గత నెలలో కరూర్ బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి జ్ఞాపకార్థం ఈ ఏడాది దీపావళి వేడుకలకు దూరంగా ఉండాలని తమ పార్టీ శ్రేణులకు, మద్దతుదారులకు పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం పార్టీ అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది.

వివరాలు 2లో..

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

- రైతులకు ఎలాంటి కష్టం రాకూడదన్న మంత్రి నాదెండ్ల
- ధాన్యం సేకరణపై ప్రభుత్వ పక్కా ప్రణాళిక
- గోనె సంచులు, రవాణా, లేబర్ సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు
- దళారులను అరికట్టేందుకు పోలీసులతో కలిసి ప్రత్యేక కార్యాచరణ
- పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే మిల్లర్లపై కఠిన చర్యలు
- రైతులకు నచ్చిన మిల్లుకు ధాన్యం అమ్ముకునే పూర్తి స్వేచ్ఛ కల్పన

వివరాలు 2లో..



## దళారీలను నమ్మి మోసపోవద్దు: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



- వీఐపీ దర్శనాల పేరుతో భక్తులను మోసం చేస్తున్న దళారులు
- టీటీడీ, మంత్రుల కార్యాలయాల అధికారులమని నమ్మబలుకుతున్న కేటుగాళ్లు
- దళారుల మాటలు నమ్మవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి
- దర్శనం, వసతి కోసం అధికారిక వెబ్‌సైట్‌నే ఆశ్రయించాలని సూచన
- మోసగాళ్లపై ప్రత్యేక డ్రైవ్.. కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- దళారులు కనిపిస్తే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయాలని భక్తులకు పిలుపు

వివరాలు 2లో..

## గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్.. స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్

- ఢిల్లీలో ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో మాట్లాడిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- స్వదేశీయంగా తయారైన సెమీకండక్టర్ వేఫర్‌ను సభలో ప్రదర్శన
- భారతదేశ డేటా దేశ సరిహద్దుల లోపలే ఉండాలని స్పష్టీకరణ
- అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేస్తున్న భారత్
- ప్రపంచ చిప్ డిజైనర్లలో 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారని వెల్లడి

వివరాలు 2లో..



## బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు




- బీజేపీకి ఒక మతాన్ని ఆపాదించడం సరికాదన్న మాధవ్
- సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేది తమ నినాదం అని వెల్లడి
- సమాజంలో వివక్షకు గురైన వర్గాల గౌరవాన్ని పెంచుతామన్న మాధవ్

పెన్ పవర్ డెస్క్:బీజేపీని కేవలం ఒక మతానికి చెందిన పార్టీగా చూడటం సరి కాదని ఆ పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. తిరుపతిలో ఆయన మీడియా

వివరాలు 2లో..

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

- ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా
- ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా
- కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్: ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడు కుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఫ్యూచర్ లీడర్ లోకేష్ నా...

చంద్రబాబు తర్వాత ఎవరు.. ఈ ప్రశ్నకు టీడీపీలో అయితే ఆన్సర్ వెంటనే వస్తుంది నారా లోకేష్ అని..! మరి కూటమి ప్రభుత్వంలో ఎవరు..? అది చెప్పడం కొంచం కష్టం.. అయితే ఆ కష్టాన్ని ప్రధాని మోదీ ఈజీ చేస్తున్నారా.. ? నారా లోకేష్‌ను ఫ్యూచర్ లీడర్‌గా రెడీ చేస్తున్నారా..?ఏపీలో ఎన్నికలు కొత్త 'సన్‌రైజ్'ను తీసుకురావచ్చు, కానీ 'సన్ సెట్' కూడా జరుగుతుంది" అని మోదీ చంద్రబాబు, లోకేష్‌లను ఉద్దేశించి విమర్శించారు. ఇక్కడ సన్‌సెట్ అంటే నారా లోకేష్ రాజకీయ భవితవ్యం ఆ ఎన్నికలతో ముగిసిపోతుందన్నది మోదీ మాటల అంతరార్థం అదే నరేంద్రమోదీ .. అదే కర్నూలులో ఇప్పుడు ప్రధానిగా అధికారిక హోదాలో నారా లోకేష్ కు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. అవసరానికి మించి ఎలివేషన్ ఇస్తున్నారు. చిన్నబాబుతో ప్రత్యేక సమావేశాలు.. ఆయన్ను ప్రత్యేకంగా పొగడటాలు.. ట్వీట్‌లలో ప్రత్యేక ప్రస్తావనలు..వీటన్నింటి ద్వారా ప్రధాని మోదీ నారా లోకేష్ ఫ్యూచర్ లీడర్ అన్న సంకేతాలు ఇస్తున్నారా..?ప్రస్తుతానికి ఇది అప్రస్తుతమే కానీ%ొ% ఓ చర్చ అయితే పార్టీలో నడుస్తుంటుంది కదా.. టీడీపీలో అయితే దీనిపై పెద్దగా ఆలోచించడానికేం ఉండదు.. చంద్రబాబు తర్వాత లోకేషే.. ! అయితే పార్టీలో పొజిషన్ కాకుండా.. ప్రభుత్వంలో పొజిషన్ గురించి మాట్లాడుకున్నప్పుడు దీనికి ఆన్సర్ చెప్పడం అంత సులభం కాదు. పైగా చంద్రబాబు యాక్టివ్‌గా ఉన్నంత కాలం ఆయన నాయకత్వమే ఉండే అవకాశం ఉంటుంది. ఏపీలో బీజేపీ మైనర్ పార్టీ కాబట్టి.. ఈ కూటమిలో కీలకంగా ఉన్న జనసేన, బాగా పాపులారిటీ ఉన్న జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా లోకేష్ కు పోటీదారు అవుతారు. అయితే ఈ డిస్కషన్ రాకుండా చేసేందుకు రెండు పార్టీల నేతలు ఈ చర్చను రానివ్వరు. పైగా పవన్ కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వంలో ఇంకో 15 ఏళ్లు ఉండాలని పలు సందర్భాల్లో చెప్పారు. లోకేష్ కూడా తన రాజకీయ భవితవ్యంపై చర్చ రాకుండా జాగ్రత్త పడతారు.. కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగిన విషయాన్ని గుర్తుచేసుకుంటే.. అప్పట్లో పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఇచ్చిన ప్రాధాన్యత తెలుస్తుంది. ప్రమాణ స్వీకార వేదికపై పవన్‌ను ప్రత్యేకంగా పక్కకు పిలవడం%ొ% ఆ తర్వాత అమరావతి 2.0 కార్యక్రమంలోనూ పవన్ కు ప్రాధాన్యత ఇవ్వడం%ొ% మరో సందర్భంలో ఆయన్ను పెనుగాలిగా అభివర్ణించారు. ఇప్పటికీ పవన్ కల్యాణ్ పట్ల ఆ ప్రత్యేకమైన అభిప్రాయం ఉంది. అయితే ఈ మధ్య కాలంలో లోకేష్ ఢిల్లీ స్థాయిలో రైజ్ అయ్యారు.కూటమిలో కీలకంగా ఉన్నప్పటికీ జాతీయ స్థాయిలో మాత్రం లోకేష్ లో ప్రొఫైల్ మెయింటెయిన్ చేసేవారు. అయితే విశాఖలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం తర్వాత లోకేష్ రేంజ్ పెరిగింది. గిన్నీస్ రికార్డ్ స్థాయిలో దాని నిర్వహణ విషయంలో లోకేష్ చూపిన చొరవను ప్రధాని గుర్తించారు. వేదిక మీదనే ప్రత్యేక స్థానాన్నిచ్చారు. ఆ తర్వాత వచ్చి తనను కలవాలంటూ పిలిచారు. ప్రధాని ఆహ్వానం మేరకు లోకేష్ కుటుంబంతో సహా వెళ్లి మోదీని కలిశారు. ఆయనతో కలిసి దాదాపు గంటన్నర సేపు డిన్నర్ మీటింగ్ చేశారు. అప్పటి నుంచే మోదీతో లోకేష్ అటాచ్‌మెంట్ పెరిగింది. ఆ తర్వాత లోకేష్ ఢిల్లీ వెళ్లడం కూడా పెరిగింది. చాలామంది కేంద్రమంత్రులను తరుచూ కలుస్తున్నారు. గుగూల్ ను విశాఖకు రప్పించడంతో ఆయన ఖ్యాతి అమాంతం పెరిగిపోయింది. ప్రధాని సహకారం లేకుండా ఇది జరిగే అవకాశం లేదు. యోగాంధ్ర సక్సెస్ గురించి ఆయన కేంద్ర కేబినెట్‌లో మాట్లాడారు. నిన్న కర్నూల్ పర్యటన తర్వాత.. ట్వీట్ చేసిన ప్రధానమంత్రి%ొ% ప్రత్యేకంగా లోకేష్‌ను మెన్షన్ చేశారు. దీనిని బట్టే ఆ ట్వీట్‌కు ఉన్న ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. ప్రత్యేకంగా చెప్పడానికి లోకేష్ ఏమీ ముఖ్యమంత్రి కాదు కదా%ొ% లోకేష్‌కు ఆ స్థాయి ఎలివేషన్ ఇవ్వడానికి ప్రధానికున్న ప్రధానమైన కారణం ఏంటి.ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయంతో కూటమి ఏపీలో తిరుగులేని స్థానంలో ఉంది కానీ.. 2019కి ముందు పరిస్థితి వేరు. ప్రధాని హోదాలో నరేంద్ర మోదీతో సహా.. బీజేపీ మొత్తం లోకేష్‌ను కూడా టార్గెట్ చేసింది. అంటే 2019కి ముందు నారా లోకేష్ పై ప్రధాని మోదీకి తీవ్రమైన వ్యతిరేకత భావం ఉంది. వారసత్వంగా వచ్చి ప్రజలపై పెత్తనం చేయాలనుకుంటున్నారని భావనకు వచ్చారు. సమర్థత ఉన్న వారసులను ప్రోత్సహించడానికి మోదీ వెనుకాడరు. కానీ ప్రజలపై బలవంతంగా రుద్దితేనే వ్యతిరేకిస్తున్నారు. లోకేష్ విషయంలో అప్పట్లో ఆయన అదే ఫీల్ అయ్యారని ప్రచారసభల్లోని మాటలను బట్టి అర్థమైపోతుంద ఆ తర్వాత ఐదేళ్లకు పరిస్థితులు మారాయి. 2024లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయితే ఈ కూటమి కట్టడంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారని.. బీజేపీని టీడీపీని కలపడానికి తన వంతు కృషి చేశారని జనసేన నేతలు .. పవన్ కల్యాణ్ కూడా చెబుతుంటారు. దానికి తగ్గట్లుగా ప్రధాని ఆయనకు ప్రాధాన్యం కూడా ఇచ్చారు. "రాష్ట్రవ్యాప్తంగా 'సూపర్ జీఎస్టీ , సూపర్ సేవింగ్స్' ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. సృజనాత్మక పోటీల ద్వారా, యువతలో జీఎస్టీ పట్ల అవగాహన పెంచగలిగారు.." అని అభినందించారు. ప్రత్యేకంగా ట్వీట్ కూడా చేశారు. ఇటీవలి కాలంలో ప్రధాని మోదీ .. నారా లోకేష్ పై ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. వ్యక్తిగత అంశాలపైనా సలహాలు ఇస్తున్నారు. కర్నూలులో హెలికాప్టర్ వద్ద ఆహ్వానం పలికినప్పుడు బాగా బరువు తగ్గావు అని లోకేష్‌ను అభినందించారు. లోకేష్ పై ప్రధాని మోదీ.. కూటమిలో పార్టీ నేత అయినందునే అభిమానం చూపిస్తున్నారని అనుకోలేము. వారసుడు అనే వ్యతిరేకతను మోదీ తుడిచేసుకున్నారని ఆయన సామర్థ్యాన్ని గుర్తించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. చంద్రబాబు తర్వాత లోకేష్ నాయకత్వాన్ని అన్ని రకలుగా మోదీ గుర్తిస్తున్నారా అన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. జరుగుతన్న సంఘటనలు దానిని బలపరుస్తున్నాయి కూడా..!ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూడాలి. పొత్తులతో పార్టీలను నడుపుతున్నప్పుడు.. మిత్రుల మనోభావాలను పట్టించుకోవాలి. పవన్ కల్యాణ్ నిర్ద్వందంగా చంద్రబాబు నాయకత్వాన్ని సమర్థిస్తున్నారు. ఇంకో 15 ఏళ్లైనా ఆయన నేతృత్వంలో పనిచేయడానికి సిద్ధమే అన్నట్లు మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ అలా అంటున్నారుని కానీ.. ఆయన పార్టీ క్యాడర్ మాత్రం ఆయన్ను ఎప్పుడు సీఎంగా చూద్దామా అన్న ఆతృతలో ఉంది. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వారికి నచ్చడం లేదు కూడా .. ఇక్కడ ఇంకో విషయం జాగ్రత్తగా చూస్తే.. పవన్ చంద్రబాబు నాయకత్వాన్ని అన్నారు కానీ.. టీడీపీ నాయకత్వం అనలేదు. అంటే టీడీపీలో ఎవరైనా అని చెప్పలేదు. అదే సమయంలో లోకేష్‌పైన వ్యతిరేకత కూడా వ్యక్తం చేయలేదు. ఆయనతో చాలా సోదర, సుహృద్భావ రిలేషన్‌ను కొనసాగిస్తున్నారు. అంతేకాదు.. మరికొన్ని మంత్రిత్వ శాఖలను లోకేష్ నిర్వహించగలరు అని చెప్పడం ద్వారా ఆయన కూడా లోకేష్‌కు ఎలివేషన్ ఇస్తున్నట్లే అనుకోవచ్చు. ప్రస్తుతానికి అమరావతి, పోలవరం, విశాఖ ఆర్థిక రాజధాని, రాయలసీమ ఇండస్ట్రియల్ కేపిటల్ అనే స్పష్టమైన ఫోకస్‌తో కూటమి నడుస్తోంది. చంద్రబాబు నాయకత్వం విషయంలో కూటమిలో వాళ్లకు ఇసుమంతైనా వ్యతిరేకత లేదు. కాకపోతే.. ఈ మధ్య జరిగిన కొన్ని సంఘటనలు.. ప్రధాని స్థాయి వాళ్ల స్పందనలు లోకేష్ ప్రాధాన్యతను పెంచాయి. అందుకే ఆయన ఫ్యూచర్ లీడర్ అనే చర్చకు దారితీశాయి.

### గ్లోబల్ మార్కెట్‌కు భారత్ సవాల్..
### స్వదేశీ చిప్‌ను ప్రదర్శించిన అశ్విని వైష్ణవ్

భారతదేశపు సాంకేతిక సత్తాను ప్రపంచానికి చాటిచెబుతూ కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. అత్యంత సంక్లిష్టమైన 2 నానోమీటర్ల సెమీకండక్టర్ చిప్‌లను మన దేశంలోనే డిజైన్ చేస్తున్నామని, ఈ రంగంలో ప్రపంచ మార్కెట్‌ను శాసించే సత్తా భారత్‌కు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రసంగించిన ఆయన, స్వదేశీయంగా అభివృద్ధి చేసిన ఒక సెమీకండక్టర్ వేఫర్‌ను చేతిలోకి తీసుకుని ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచంలోని మొత్తం గ్లోబల్ చిప్ డిజైన్ ఇంజనీర్లలో ఇప్పటికే 20 శాతం మంది మన దేశంలోనే ఉన్నారు. ఇది మనకు ఒక ప్రత్యేకమైన బలాన్ని ఇచ్చింది. గతంలో 5 లేదా 7 నానోమీటర్ల చిప్‌లను డిజైన్ చేసేవాళ్ళం. కానీ ఇప్పుడు అత్యంత చిన్నవి, సంక్లిష్టమైనవి అయిన 2 నానోమీటర్ల చిప్‌లను ఇక్కడే డిజైన్ చేస్తున్నాం" అని వివరించారు.చిప్ తయారీ అనేది ఎంత క్లిష్టమైన ప్రక్రియో ఆయన సులభంగా పోల్చి చెప్పారు. "ఒక చిన్న వేఫర్‌పై ఒక పూర్తి నగరాన్ని నిర్మించడం లాంటిది ఈ ప్రక్రియ. దానికి దాని సొంత ప్లంబింగ్, హీటింగ్, ఎలక్ట్రికల్ నెట్‌వర్క్, సర్క్యూట్‌లు అన్నీ ఉంటాయి. చిప్‌లోని సర్క్యూట్‌లు మానవ వెంట్రుక కంటే 10,000 రెట్లు చిన్నవిగా ఉంటాయి" అని తెలిపారు. చిప్ తయారీ పరిశ్రమలో ఐదు నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోతే 200 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని ఒకరు తనతో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అదేవిధంగా, డేటా సార్వభౌమాధికారం ప్రాముఖ్యతను వైష్ణవ్ నొక్కిచెప్పారు. "డేటాయే కొత్త ఆయిల్. డేటా సెంటర్లు కొత్త రిఫైనరీలు. నేటి ఆర్థిక వ్యవస్థలో రూపుదిద్దుకుంటున్న ఈ కొత్త ఆర్థికశక్తిపై మనకే నియంత్రణ ఉండాలి. మన దేశంలోని ప్రతిభావంతులకు ఇక్కడే అవకాశాలు లభించేలా చూడాలి" అని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి సంబంధించిన డేటా భౌగోళికంగా దేశ సరిహద్దుల్లోపలే ఉండాలని ఆయన గట్టిగా చెప్పారు. డిజిటల్ క్రెడిట్, వేగవంతమైన మొబైల్ డేటా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎమ్) వంటివి భారతదేశ డిజిటల్ వృద్ధి ప్రస్థానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

### దీపావళి వేడుకలు జరుపుకోవద్దు...

మొదటి పేజి తరువాయి

కరూర్‌లో జరిగిన దురదృష్టకర సంఘటనలో మనం ఎంతోమందిని కోల్పోయామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈసారి దీపావళి సంబరాలను ఎవరూ జరుపుకోవద్దని పార్టీ అధ్యక్షుడు విజయ్ విజ్ఞప్తి చేసినట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో టీవీకే పేర్కొంది. మృతుల జ్ఞాపకార్థం నివాళులు అర్పించాలని కోరింది. దీపావళి వేళ వేడుకలకు బదులుగా మౌనంగా సంతాపం పాటిం చాలని సూచించింది.గత నెలలో కరూర్‌లో విజయ్ ప్రసంగించిన సభకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోగా, 60 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై మొదట మద్రాస్ హైకోర్టులో, ఆ తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. జనసమీకరణ, భద్రతా ఏర్పాట్లలో తీవ్ర లోపాలు ఉన్నాయని గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, పారదర్శక విచారణ కోసం కేసును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అజయ్ రస్తోగి నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ పర్యవేక్షణలో ప్రస్తుతం సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించగా, నటుడు విజయ్ తన పార్టీ తరఫున రూ. 20 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష, విజయ్ రూ. 2 లక్షలు అందజేశారు. కరూర్ విషాదం నుంచి ఇంకా కోలుకోకముందే దీపావళి రావడంతో, పండుగ వేడుకలను రద్దు చేసుకుని మృతులకు నివాళి అర్పించాలని టీవీకే ఈ నిర్ణయం తీసుకుంది.

### బీజేపీ ఏ ఒక్క మతానికో పరిమితం కాదు

- మొదటి పేజి తరువాయి

సమా వేశంలో మాట్లాడుతూ.. బీజేపీపై కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. "సర్వధర్మ సమభావన, హైందవ ధర్మం నిత్యనూతనం అనేవే మా నినాదాలు" అని ఆయన తేల్చిచెప్పారు.సమాజంలో కొన్ని వర్గాలు వివక్షకు గురవుతున్నాయని, అలాంటి వారి ఆత్మగౌరవాన్ని పెంచడమే తమ లక్ష్యమని మాధవ్ తెలిపారు. ముఖ్యంగా క్షురక వృత్తిలో ఉన్న నాయిబ్రాహ్మణులను చిన్నచూపు చూస్తున్నారని, వారు బలహీనులు కాదని, బలవంతులని సమాజానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. నాయిబ్రాహ్మణులకు నాదస్వరం వాయించడంతో పాటు ధన్వంతరి ఆయుర్వేదంలో కూడా ప్రావీణ్యం ఉందని ఆయన గుర్తుచేశారు.ఈ నేపథ్యంలోనే నాయిబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవిని', 'స్వరం' అనే ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మాధవ్ ప్రకటించారు. లోక కల్యాణం కోసం, అన్ని వర్గాల ప్రజల క్షేమం కోసం దేశవ్యాప్తంగా యాగాలు కూడా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. సమాజంలోని ప్రతి ఒక్కరి గౌరవాన్ని కాపాడటమే తమ పార్టీ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

# ఏఐ రెండంచుల కత్తి... మనిషి కంట్రోల్ దాటితే పెను ప్రమాదం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రజలకు శక్తినిచ్చే అద్భుతమైన సాధనమని, అయితే దాన్ని మంచికి, చెడుకు కూడా ఉపయోగించే ప్రమాదం ఉందని ఎంఐటీకి చెందిన నిపుణుడు నీల్ థాంప్సన్ హెచ్చరించారు. ఏఐ అనేది రెండంచులు ఉన్న కత్తిలాంటిదని, దాని వాడకాన్ని బట్టి తీవ్రమైన పరిణామాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ వార్తా సంస్థ ఎన్డీటీవీ నిర్వహించిన 'వరల్డ్ సమ్మిట్ 2025'లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

ఎన్డీటీవీ ప్రతినిధి శివ్ అరూర్‌తో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో థాంప్సన్ మాట్లాడుతూ.. ఏఐ వల్ల ఎదురయ్యే కొన్ని భయానకమైన పరిస్థితులను ఉదహరించారు. "ఏదైనా ఒక సంస్థపై అసంతృప్తిగా ఉన్న ఒక వ్యక్తి, ఏఐని ఉపయోగించి ప్రతిచోటా లక్షలాదిగా చెడు రివ్యూలతో ముంచెత్తితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. అలాగే, నిజమో కాదో తేల్చుకోలేని రీతిలో మీ ఈ-మెయిల్స్ బాక్సు నిండిపోతే అది ఎంత భయంకరంగా ఉంటుంది?" అని ఆయన ప్రశ్నించారు. కంప్యూటర్ల శక్తి పెరిగేకొద్దీ, వాటిని నియంత్రించడం ఒక పెద్ద సవాలుగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.

ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుందని అంగీకరిస్తూనే, ఉద్యోగాల భద్రతపై ఆందోళనలను ప్రస్తావించారు. ఏదైనా ఒక ఉద్యోగం ఆటోమేషన్ అవుతుందనే భయం ఉంటే, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి, వాటిని పూర్తిగా అమలు చేయడానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. దీనినే ఆయన "ఏఐ లాస్ట్ మైల్ కాస్ట్" అని అభివర్ణించారు. కొత్త ఆలోచనల కోసం ఏఐని వాడటం అద్భుతమే అయినా, అది వంద శాతం కచ్చితమైనది కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. "ఏఐ చేసే చిన్న పొరపాట్లు కూడా ఊహించని తీవ్ర నష్టాలకు దారితీయవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.యుద్ధ క్షేత్రంలో ఏఐ వాడకంపై తలెత్తే నైతిక సందిగ్ధాల గురించి కూడా థాంప్సన్ మాట్లాడారు. "రెండు దేశాల మధ్య యుద్ధం లేదా మార్కెట్‌లో ప్రత్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పుడు, వారు తమ సామర్థ్యాలను పెంచుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో, నిర్ణయాలు తీసుకోవడంలో మానవ ప్రమేయం ఆలస్యానికి కారణమవుతోందని భావిస్తే, ఆ నియంత్రణను ఏఐకి వదిలేసే ప్రమాదం ఉంది. ఇది నిజంగా పెను సవాళ్లను సృష్టిస్తుంది. దీనిని ఎలా నియంత్రించాలనే దానిపై మనం తీవ్రంగా ఆలోచించాలి" అని థాంప్సన్ వివరించారు. ఈయన ఎంఐటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లో ఫ్యూచర్‌టెక్ రీసెర్చ్ ప్రాజెక్ట్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

## ఈసారి ధాన్యం కొనుగోలు పండుగలా జరగాలి

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో నేడు మంత్రి నాదెండ్ల అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గోనె సంచులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గోనె సంచుల సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక విధివిధానాలు విడుదల చేస్తామని తెలిపారు.పీడీఎస్ బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులకు మంత్రి నిర్దేశించారు. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. ఎఫ్ సీఐకి 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.

గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఫార్మర్ ఫ్రెండ్లీ విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.

రైతులు సులభంగా వాట్సాప్‌లో "%ఎ×%" అని సందేశం పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుంచి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.

ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %ఉ% ఎండీ ఢిల్లీ రావు, వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్, ఆర్టీజీఎస్ సీఈవో ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై డీఎంలు, డీఎస్ఓలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దళారీలను నమ్మి మోసపోవద్దు: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో భక్తులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, దళారుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవల వంటి అత్యంత డిమాండ్ ఉన్న టికెట్లు ఇప్పిస్తామంటూ కొందరు మోసగాళ్లు అమాయక భక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ మోసగాళ్లు తమను తాము టీటీడీ కార్యాలయాల్లో పనిచేసే అధికారులుగా, మంత్రులు లేదా ఇతర ప్రజాప్రతినిధుల పేషీ సిబ్బందిగా పరిచయం చేసుకుంటున్నారని చైర్మన్ వివరించారు. ఇలా భక్తులను నమ్మించి వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు తమ దృష్టికి అనేకం వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించవద్దని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.దర్శన టికెట్లు, వసతి గదుల కోసం కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బుక్ చేసుకోవాలని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మధ్యవర్తుల ద్వారా ప్రయత్నించి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు టీటీడీ ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించిందని ఆయన వెల్లడించారు.ఎవరైనా మధ్యవర్తులు తమను సంప్రదిస్తే, భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ విభాగానికి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. అందరూ కలిసికట్టుగా తిరుమల పవిత్రతను కాపాడుకుందామని, క్షేత్రాన్ని దళారుల బారి నుంచి సురక్షితంగా ఉంచుదామని బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది

ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం.అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి.ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## మంత్రులు స్పందిస్తున్నారు కదా అని నేతలు మౌనంగా ఉంటే ఎలా?

- మొదటి పేజి తరువాయి

సీనియర్ నేతలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, మద్యం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ కొనసాగుతోందని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టత ఇచ్చారు. దర్యాప్తులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు సమాచారం.మరోవైపు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం కావడంపై నేతలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ఇంత పెద్ద ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు వారు ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, వర్ల రామయ్య సహా పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది

- మొదటి పేజి తరువాయి

రాజ్‌నాథ్ సింగ్ సందర్శిం చారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం

- మొదటి పేజి తరువాయి

నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు.కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చుని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## పాక్-ఆఫ్ఘన్ వివాదాన్ని పరిష్కరించడం నాకో లెక్క కాదు.. ఎంతో చేసినా నోబెల్ రాలేదు

- మొదటి పేజి తరువాయి

ఆ వివాదాన్ని పరిష్కరించడం తనకు చాలా సులువైన పని అని ఆయన అభివర్ణించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణ జరుగుతున్న విషయం నాకు తెలుసు. నేను తలచుకుంటే ఆ సమస్యను పరిష్కరించడం చాలా తేలిక. ఇది నా తొమ్మిదో లక్ష్యం అవుతుంది. ప్రస్తుతానికి నేను అమెరికాను నడపాలి, కానీ యుద్ధాలను పరిష్కరించడం నాకిష్టం" అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా, అణుశక్తి దేశాలైన భారత్-పాకిస్థాన్ మధ్య శాంతిని నెలకొల్పింది తానేనని ట్రంప్ మరోసారి తన పాత వాదనను వినిపించారు. అయితే, ఆయన వాదనను గతంలోనే భారత ప్రభుత్వం గట్టిగా ఖండించింది. ఇరు దేశాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితంగానే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని భారత్ ఎప్పటినుంచో స్పష్టం చేస్తోంది.ఇంత చేసినా తనకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "నేను ఎనిమిది యుద్ధాలు ఆపాను. రువాండా, కాంగో, భారత్-పాకిస్థాన్ వంటి ఎన్నో వివాదాలు పరిష్కరించాను. ప్రతీసారి, 'ఈ యుద్ధం ఆపితే మీకు నోబెల్ బహుమతి వస్తుంది' అని అనేవారు. కానీ నాకు రాలేదు. ప్రాణాలు కాపాడటం తప్ప నాకు వేరే విషయాలపై ఆసక్తి లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తనకంటే ముందున్న ఏ అధ్యక్షుడు ఒక్క యుద్ధాన్ని కూడా ఆపలేదని, తాను మాత్రం కోట్లాది మంది ప్రాణాలను కాపాడానని ఆయన పేర్కొన్నారు.

## ప్రజల కోసమే రూ. 8 వేల కోట్ల నష్టం భరిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

ఆయన విమర్శించారు.స్వచ్ఛ ఆంధ్ర సాధన కోసం ప్రతి నెలా ఒక ప్రత్యేక థీమ్‌తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గాలి కాలుష్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం వల్ల ప్రజలు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.'సూపర్ జీఎస్టీ' విధానంలో భాగంగా, సోలార్ విద్యుత్‌పై జీఎస్టీని భారీగా తగ్గించామని మంత్రి వివరించారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ఖజానాకు ఏటా రూ. 8 వేల కోట్ల నష్టం వాటిల్లుతున్నా, కేవలం ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే ఈ భారాన్ని మోస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'సూపర్ జీఎస్టీ %–% సూపర్ సేవింగ్స్' అవగాహన ర్యాలీని కూడా ఆయన ప్రారంభించారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు



# వాడపల్లి తిరుమలలో భక్తి ప్రవాహం



- స్వామివారి చక్రస్నానంతో ముగిసిన బ్రహ్మోత్సవ మహోత్సవాలు
- ఆధ్యాంతం ఆధ్యాత్మికం శ్రీ చక్ర స్నానఘట్టం
- పులకించిన భక్తజన సందోహం
- ఆధ్యాత్మిక శోభతో పులకించిన వాడపల్లి
- శంకు చక్రాల దివ్య మంగళ రూపం... దర్శించుకోవడం కోసం పోటీపడిన భక్తజనం







కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆధ్యాత్మిక తారకరామంగా 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. తొమ్మిదవ రోజు జరిగిన చక్రస్నాన మహోత్సవం భక్తి తరంగాల్లో సాగి, వాడపల్లి గ్రామం మొత్తం వేదమంత్రాల ఘోషలతో నిండిపోయింది.వేద పండితుల నేతృత్వంలో విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మహాశాంతి హోమం, మహాపూర్ణాహుతి, అవభృథ స్నానం (చక్రస్నానం) ఘనంగా నిర్వహించారు. వేదఘోషల నడుమ భక్తులు 'గోవిందా... గోవిందా...' నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పవిత్ర సందర్భంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించి చక్రస్నానంలో పాల్గొన్నారు. శనివారం రోజు ఆలయానికి విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్. చక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని మంత్రికి అందించారు.ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, నల్ల సూర్య చక్రధర్ రావు నేతృత్వంలో భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనము, మహాదాశీర్వచనము, ఏకాంత సేవ, నీరాజన మంత్రపుష్పములు మహోన్నతంగా జరిగాయి.ఆలయ సూపరింటెండెంట్ పులపటి రాంబాబు, రాపాక శ్రీనివాస్ మాట్లాడుతూభక్తుల రద్దీ ఉన్నప్పటికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు.భజనల స్వరాలు, వేదమంత్రాల నినాదాలు, హారతల వెలుగులు కలిసిన వాడపల్లి తిరుమల ఈ రోజు భక్తి పరవశంతో ప్రకాశించింది. స్వామివారి దివ్య సన్నిధిలో భక్తులు ఆత్మశాంతి, ఆనందభావనతో తడిసి ముద్దయ్యారు. "భక్తి పుణ్య ప్రవాహంలో తేలిన కోనసీమ తిరుమల" వాడపల్లి క్షేత్రంలో చక్రస్నాన మహోత్సవం ఆధ్యాత్మిక ఉత్సవంగా నిలిచింది... మొత్తానికి శనివారం రాత్రి స్వామివారి కి చక్రస్నానం ఘట్టంతో బ్రహ్మోత్సవ మహోత్సవాలు ముగిసాయి..

చిరంజీవి అత్తిలి, స్టాఫ్ రిపోర్టర్ కోనసీమ జిల్లా పెన్ పవర్...





# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర..






- పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు..
- ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని పిలుపు...

**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్18:**మండలంలో ఇందుకూరుపేట ప్రభుత్వ పాఠశాలలో సెక్రటరీ సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీఓ సాల్మాన్ రాజ్ ప్రధాన అతిధిగా హాజరై,ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.జనసేన మండల అధ్యక్షుడు చారపు వెంకటరాయుడు మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోందని,స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం గ్రామాల అభివృద్ధికి నాంది అవుతుందని పేర్కొన్నారు.కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మొక్కలు నాటి సంరక్షించుకోవాలని,ఇంటినుంచే బ్యాగ్ తీసుకెళ్లే అలవాటు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికే మనం సృష్టిస్తున్న కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతింటోందని హెచ్చరించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,మెడికల్ సిబ్బంది,పాఠశాల యాజమాన్యం,టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు,ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,మాజీ మండల అధ్యక్షుడు తైలం గంగాధర్ రావు,నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు,అన్నారం,కోండ్ల సురేష్ రెడ్డి,కట్టమూరి వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీపై రవాణాశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబరు 18:** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై రవాణా శాఖ ఆధ్వర్యంలో శనివారం జగ్గంపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాకినాడ రవాణాశాఖ ఇన్ స్పెక్టర్ కాశీవిశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్గంపేటలోని అన్ని ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం, సిబ్బందితో కలిసి తగ్గిన జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించారు. జగ్గంపేట శ్రీ వినాయక మోటార్స్ హీరో షోరూం నుండి మెయిన్ రోడ్డు వరకు ఈ ర్యాలీ జరిగింది. ద్విచక్ర వాహనాలపై గతంలో ఎంతమేర జీఎస్టీ ఉండేది, ప్రస్తుతం ఎంత జీఎస్టీ తగ్గిందనే దానిపై ప్రజలకు వివరించారు. తగ్గిన జిఎస్టితో వాహనదారులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వెలమర్తి సూర్యచంద్రరమేష్, నక్కిన దొరబాబు, హొండా షోరూం రొంగల వెంకటరమణ, సుజుకి పి.శ్రీనివాస్, టీవీఎస్ శ్రీధర్, బజాజ్ రామకృష్ణ, లంక వసంత్, గెద్ద దుర్గాప్రసాద్, స్వామి, రాము, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్ లో దొరికి కులాన్ని అడ్డుపెట్టుకుంటున్న టిడిపి దళారి

- ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు మజ్జి రాంబాబు ఫోన్ కాల్ డేటా బయట పెట్టాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 18 :**మద్యం సిండికేట్ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు కులాన్ని అడ్డుపెట్టుకొని తప్పించుకునేందుకు యత్నిస్తున్నాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ విభాగం ఇంచార్జ్ మజ్జి అప్పారావు విమర్శించారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆ సంఘటన లో సంబంధం లేకపోతే ట్రూత్ టెస్ట్ కు మజ్జి సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాంబాబు కాల్ డేటాను బయటపెట్టాలని సవాల్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తూర్పుకాపులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తూర్పు కాపులకు స్థలం కేటాయించారని గుర్తు చేశారు. గతంలో నగరంలో దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి తూర్పు కాపులను గుర్తించి 2004 , 2009 లలో పార్టీ టికెట్ రౌతు కిచ్చి గెలిపించారని అన్నారు. 2014లో తూర్పు కాపులైన రౌతు కు సీటు కేటాయిస్తే ఆయన ను ఓడించేందుకు టిడిపి నాయకులుపని చేశారని అన్నారు. అదే రుడా చైర్మన్ పదవి తూర్పు కాపు సామాజికవర్గానికి చెందిన రౌతుకు భరత్ రామ్ కేటాయించారని గుర్తు చేశారు. ఇటీవల టిడిపి నాయకులు తూర్పు కాపు కులానికి ద్రోహం చేశారని అన్నారు. ఆర్యపురం కో- పరేటివ్ అర్బన్ బ్యాంకు పదవి లో ఉన్న పోలాకి పరమేష్ ను 15 నెలల్లోనే రాజీనామా చేసి వెళ్లే లా కుట్ర చేశారని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో వైసిపి ట్రేడ్ యూని యన్ నాయకులు సప్ప ఆది నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి రోక్కమ్ త్రినాథ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యామ్, సిటీ సెక్రెటరీ అజ్జవరపు శ్రీను, చంద్రమోహన్, నంద స్వామి, శివ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోరుకొండ పోలీస్ స్టేషన్ తాత్కాలికంగా మార్చబడినది..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 18:**కోరుకొండ మండలం పోలీస్ స్టేషన్ తాత్కాలికంగా మార్చబడినది కోరుకొండ శివాలయం సమీపంలో గల కోరుకొండ సచివాలయం టు పక్కన ఉన్న కోరుకొండ కు సంబంధించిన రైతు భరోసా భవనం టు లోకి మార్చబడినది ప్రస్తుతం ఉన్న పోలీస్ స్టేషన్ భవనం శిథిల వ్యవస్థకు చేరుకోవడంతో పోలీస్ స్టేషన్ భవనం నూతనంగా నిర్మించవలసి ఉన్నందున తాత్కాలికంగా మార్చబడినది.

# సరైన శరీర కదలికలు - ఆరోగ్యానికి మొదటి అడుగు





- డాక్టర్ మోహిత్ సీత

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 18:**నిత్యజీవితంలో సరైన జాగ్రత్తలు, వ్యాయామం అలవర్చుకుంటే భుజం, మోకాళ్ళు, నడుము నొప్పులు వంటి శారీరక సమస్యలు దూరమవుతాయని ప్రముఖ ఫిజియోథెరపీ నిపుణుడు డాక్టర్ మోహిత్ సీత పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉన్న అన్నపూర్ణ డే కేర్ హోమ్‌లో నిర్వహించిన ఉచిత అధునాతన ఫిజియోథెరపీ మెగా వైద్య శిబిరంను రాష్ట్ర భారతీయ కిసాన్ సంగ్ కన్వీనర్ డాక్టర్ ఉప్పుగంటి భాస్కరరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ అధినేత డాక్టర్ మోహిత్ సీత మాట్లాడుతూ భుజం నొప్పి, మోకాళ్ళ నొప్పి, నడుము నొప్పి వంటి సమస్యలు వయస్సుతో వచ్చే వాటే కాదు. తప్పుడు కూర్చునే విధానం, శరీర భంగిమలు, వ్యాయామం లోపం వంటి కారణాల వల్లే ఈ నొప్పులు వస్తాయి. రోజూ కొద్ది నిమిషాలు సింపుల్ వ్యాయామాలు చేస్తే నొప్పులు దూరమవుతాయి” అని చెప్పారు.

డాక్టర్ మోహిత్ పాల్గొన్నవారికి శరీర భంగిమలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష ప్రదర్శనలు చేశారు. శిబిరంలో సుమారు 60 మంది ర్యాలి పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. నొప్పులతో బాధపడుతున్న పదిమందికి ఉచితంగా ఫిజియోథెరపీ మెటీరియల్ అందజేశారు.

వైద్య శిబిరం నిర్వాహకులు అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు %–%గ్రామీణ ప్రజలకు ఆధునాతన వైద్య సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిబిరాలు తరచుగా నిర్వహిస్తాం” అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉప్పుగంటి భాస్కరరావు, వందనాదేవి, సీతారత్నం, తేజశ్రీ అన్నపూర్ణ, శ్రీధర్, కుమార లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి శ్యామ్ జాదుగరు మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

# రాజకీయంగా ఎదిగిన మజ్జి రాంబాబు పై కుట్రలు చేస్తే సహించేది లేదు

తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18**కష్టార్జితంతో రాజకీయంగా ఎదిగిన నగర టిడిపి అధ్యక్షుడు మజ్జి రాంబాబు పై మాజీ ఎంపీ భరత్ కుట్ర రాజకీయాలు చేయడం దారుణమని, భవిష్యత్తులో పునారావృతం అయితే సహించేది లేదని అన్నపూర్ణమ్మ పేట తూర్పు కాపు సంఘ అధ్యక్షుడు పోలాకి పరమేష్ అన్నారు. ఆధునిక సాంకేతికత ఏఐతో చేసిన వాయిస్ తో వివాదం సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పరమేష్ మాట్లాడుతూ, రాజమండ్రి సిటీ, రూరల్ లో 60 వేలమంది తూర్పు కాపు సంఘీయాలున్నారని, ఆర్థికంగా బలంగా లేకపోయినా సంఖ్యాపరంగా బలంగా ఉన్నామని అన్నారు. పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన రౌతు సూర్యప్రకాశరావుని భరత్ అధికారంలో ఉండగా నిర్లక్ష్యం చేశారన్నారు. సెంట్రల్ కూరగాయల మార్కెట్ తరలింపు కోసం మజ్జి రాంబాబు భరత్ ని భరత్ ను చాలాసార్లు కలిసిన జరగలేదన్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హయాంలో కూరగాయల మార్కెట్ తరలింపునకు నోచుకుందన్నారు. రాంబాబు ను రాజకీయంగా ఇబ్బందులు పెట్టాలని భరత్ యత్నాలు చేయడం తగదన్నారు. నగర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ చైర్మన్ చింతా జోగినాయుడు మాట్లాడుతూ, ఫోన్ కాల్ వాయిస్ కి మజ్జి రాంబాబు వాయిస్ కి ఏమాత్రం పొంతన లేదన్నారు. కుట్రలు చేసేముందు తాము సంఖ్యాపరంగా బలంగా ఉన్నామన్న సంగతి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో తూర్పు కాపు సంఘీయులు అగురు ధనరాజు, మీసాల నాగమణి, శనపతి సత్తిబాబు, కె వెంకటేష్, మారి శ్రీనివాస్, బాలకృష్ణ, చిన్న కృష్ణ, సందక లక్ష్మణరావు, త్రినాధ్, మురళీకృష్ణ, అప్పారావు, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి







ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 18**

పరిసరాల పరిశుభ్రత ప్రతి మనిషి బాధ్యతగా తీసుకోవాలి. మన చుట్టూ శుభ్రత ఉంటేనే ఆరోగ్యం, ఆనందం నిలుస్తాయి” అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.

శనివారం ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో జరిగిన ‘స్వచ్ఛ ఆంధ్ర %–% స్వచ్ఛ దివస్’ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా సైకిల్ తొక్కుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.

సైకిల్ వాడకం మన శారీరక ఆరోగ్యానికి మేలు చేయడమే కాకుండా పర్యావరణాన్ని కూడా కాపాడుతుంది” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

సర్పంచ్ కాయల జగన్నాథంతో కలిసి గ్రామంలో సైకిల్ తొక్కి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అనంతరం స్థానిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద అందుతున్న భోజనం నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం బాగుందని చెప్పడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

తరువాత ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి గ్రామ పరిసరాలను శుభ్రపరిచారు.ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, వీధి, గ్రామాన్ని శుభ్రంగా ఉంచితే దేశమంతా స్వచ్ఛంగా మారుతుంది. చిన్న చర్య పెద్ద మార్పుకు దారి తీస్తుంది” అని ఆయన పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర అవార్డులలో రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఆరు పంచాయతీలు మాత్రమే ఎంపిక కావడం, అందులో లొల్ల పంచాయతీ ఉండటం గర్వకారణమని అన్నారు.

ఇకపై జాతీయస్థాయిలోనూ లొల్ల పంచాయతీ ప్రధాని చేతుల మీదుగా అవార్డు పొందేలా కృషి చేయాలి” అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.తరువాత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం%–%శుభ్రతకు సంకేతం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాలు



**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 18** .విద్యార్థులో సైన్స్ పై అవగాహన ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ దృక్పందాన్ని చెకుముకి సైన్స్ సంబరాల పెంపొందిస్తాయని మండల విద్యాశాఖ అధికారులు సతీష్ బాబు సతీష్ బాబు,కొండబాబు అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు పోస్టర్ ను శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల యూటీఎఫ్ నాయకులు హరిబాబు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి మండల స్థాయిలోనూ, మండల స్థాయిలో ప్రతిభ కనబరచిన వారికి జిల్లా స్థాయిలోను చెకుముకి టెస్ట్ నిర్వహించబడుతుంది అన్నారు. జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న చెకుముకి టెస్ట్ లో విద్యార్థులు లో మట్టిలో మాణిక్యాలను వెలికితీయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, అప్పారావు, బాలాజీ మరియు సి ఆర్ పి శ్రీనివాసు పాల్గొన్నారు.

## బాలికల శ్రేయస్సే సమాజ భవిష్యత్

- ఐసిడిఎస్ అధికారి ఏ. గజలక్ష్మి





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 18:**మహిళా, బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికా దినోత్సవం సందర్భంగా కొత్తపేట ఐసిడిఎస్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఏ. గజలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.శనివారం మండల పరిధిలోని డ్వాక్రా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఏ. గజలక్ష్మి మాట్లాడుతూ బాలికల విద్యే సమాజానికి వెలుగుని ఇస్తుంది. చిన్న వయసులో వివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయి. ప్రతి తల్లిదండ్రి తన కుమార్తెకు మంచి విద్య, ఆరోగ్య సంరక్షణ కల్పించాలి" అని తెలిపారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని హైస్కూల్‌లలో కిశోర బాలికలకు "బాల్య వివాహాలు, విద్యా ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, ఆత్మవిశ్వాసం" వంటి అంశాలపై ఎస్సే పోటీలు నిర్వహించారు. విజేతలకు మొదటి, రెండవ బహుమతులు అందజేశారు.ఏ. గజలక్ష్మి మాట్లాడుతూ ప్రతి బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఈ కార్యక్రమాల లక్ష్యం. బాలికలు ధైర్యంగా ఎదిగి సమాజానికి దిశా నిర్దేశం చేసే నాయకులుగా ఎదగాలి" అన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు, లైన్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు, సీడీపీఓ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. బాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయించరాదు

- జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబరు 18:** అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ దీపావళి సామాన్లు అమ్ముకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన తాత్కాలిక అనుమతితో కేటాయించిన షాపుల్లో మాత్రమే బాణాసంచా విక్రయించాలన్నారు. షాపుల వద్ద అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలని, తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అగ్నిప్రమాద నివారణకు నీళ్లు, ఇసుక బకెట్లు, ఫైర్ ఎగ్జిస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆది, సోమవారాల్లో ప్రభుత్వం సూచించిన సమయాల్లో అమ్మకాలు చేపట్టాలన్నారు. బాణా సంచాను ఎక్కడా నిల్వ చేయరాదని షాపుల వద్ద మాత్రమే ఉంచుకుని అమ్మకాలు చేయాలన్నారు. ఎక్కడైనా అనధికారికంగా బాణాసంచా అమ్మినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. దీపావళి పండుగను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని సామాన్లు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, పిల్లలను దూరంగా ఉంచాలని ఎస్ఐ రఘునాధరావు సూచించారు.

## కాతేరు గ్రామంలో రచ్చబండ

కోటి సంతకాల సేకరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18**

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కాతేరు గ్రామంలో యెజ్జు వాసు, ఆచంట కళ్యాణ్ ఆధ్వర్యంలో శనివారం కోటి సంతకాల సేకరణ, రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ప్రతి ఆడ బిడ్డకు నెలకి 1500 రూపాయలు చొప్పున అకౌంట్లో డబ్బు జమ చేస్తామని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 3 వేల రూపాయలు ఉద్యోగం వచ్చే వరకు అందిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇంత వరకు ఆ పథకాలు అమలు కాలేదని ఎద్దేవా చేశారు.

అనంతరం పలు వర్గాల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజ బాబు,నియోజవర్గ పరిశీలకులు నక్క నగేష్,బొప్పన సుబ్బారావు,,అత్తిలి భీమశంకరం,దాసరి శివకుమార్ అంగాడ సత్యప్రియ,దేవులపల్లి సరిత రాణి, రుఖియా సయ్యద్,కొత్తపల్లి నాగేశ్వరావు,మద్ద దుర్గారావు పెనుమాక సునీల్,అరిగేల హరీష్,కోల్లి నానీ,దేవ మాత,వీణ%శీ% దేవి,షేక్ రేష్మ చీకట్ల రంజిత్, కాగిత అశోక్, సూర్య,కానేటి నాని,నక్క ధనరాజ్, చింతపర్తి రాంబాబు, పాస్టర్ విజయ సారథి, షట్టర్ భాష, చొల్లంగి సత్యగిరి, రొంగల వెంకటేష్, చింతపర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు ముందుగానే దీపావళి పండుగ





- ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు అక్టోబర్ 18 పెన్ పవర్:** పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయని, పోలవరం నిర్వాసితులకు 1,100 కోట్ల పరిహారం చెల్లింపుతో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ముందుగానే దీపావళి పండుగ వెలుగులు వీర జిమ్మాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో భాగంగా తాజాగా గురువారం రూ.1,100 కోట్లు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. తమ ఖాతాల్లో పరిహారం సొమ్ము జమ అయిన విషయం తెలుసుకుని, కృతజ్ఞతలు తెలియచేస్తూ కుక్కునూరు, వేలేరుపాడు, దేవీపట్నం మండలాలకు చెందిన నిర్వాసిత కుటుంబాల నుంచి పలువురు ఎంపీ కార్యాలయానికి ఫోన్లు చేయగా, స్పందించిన ఎంపీ.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేలోపే ప్రతి ఒక్క నిర్వాసితునికి కూడా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తిచేసేందుకు ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో, నిర్వాసితులకు న్యాయం చేసేందుకు కూడా అంతే చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల పరిహారం విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ ఏడాది జనవరిలోనే 1,000 కోట్ల పరిహారం నిధులు తమ ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ఈ దీపావళి పండుగ ముందు తాజాగా మరో రూ: 1,100 కోట్లు విడుదల చేయటం నిర్వాసితుల కుటుంబాల్లో ఆనందాన్ని, వెలుగులను నింపుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇంకా పరిహారం అందాల్సినవారు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి గానీ, ఇళ్ళ నష్టపరిహారానికి సంబంధించి గానీ ఇంకా పెండింగులో ఉన్న బిల్లులతో పాటు కొత్తగా పెట్టబోయే బిల్లులను ప్రభుత్వానికి సమర్పిస్తే, నిర్వాసితుల ఖాతాల్లో పరిహారం జమచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. అన్ని విషయాల్లో రాష్ట్రానికి మద్దతుగా నిలుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, యువనేత, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు

# గౌడ్ కులస్తుల అవమానంపై ఆగ్రహం..





### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

### రాష్ట్ర జై గౌడ్ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ నంగేడ రంగారావు గౌడ

**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 18:**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ గౌడ్ కులస్తులను అవహేళనగా మాట్లాడిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ జై గౌడ్ సేన నాయకులు తీవ్రంగా స్పందించారు. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నంగేడ రంగారావు గౌడ్ మాట్లాడుతూ, కులాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

నంగెడ రంగారావు గౌడ్ మాట్లాడుతూ,

"కులవృత్తి అనేది కలియుగంలో పుట్టింది కాదు, తేతాయుగం నుండి కొనసాగుతోంది. రాజకీయాలు హుందాగా ఉండాలి, కానీ కులాలను అవమానించడం ఎప్పుడూ అనుచితం" అని అన్నారు.

జోగి రమేష్‌పై ఉన్న కేసులు న్యాయపరంగా నిరూపించుకోవాలని తప్ప కులస్థాయిలో విమర్శించడం తగదని హెచ్చరించారు.

గౌడ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మార్గాన్ని గంగాధర్ రావు మాట్లాడుతూ,

"గీత వృత్తి కులాలకు బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమం చేస్తాం" అని హెచ్చరించారు.



గౌతు లచ్చన్న తీసుకొచ్చిన జీవో ప్రకారం గౌడ, శెట్టి బలజ, శ్రీశైన యాత, యిడిగా కులాలు గీత వృత్తినే ఆధారంగా జీవనం సాగిస్తున్నాయని గుర్తుచేశారు.

మాజీ మంత్రి జోగి రమేష్‌పై విమర్శలు రాజకీయ పరంగా ఉంటే పర్వాలేదని, కానీ కులాన్ని తక్కువ చేసి మాట్లాడటం మన్నించలేనిదని అన్నారు. వసంత కృష్ణ ప్రసాద్ మహా టీవీ సాక్షిగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఫోటోలను దహనం చేసి, "జై గౌడ %–% జై జై గౌడ" నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నెం వెంకన్న, అంగర్ కిషోర్, మట్ట తారక సురేంద్ర, వేముల సూరిబాబు, వేముల శ్రీను, వంకా రాంబాబు, రాష్ట్ర జై గౌడ్ సేన ఉపాధ్యక్షుడు వంకా రామకృష్ణ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# స్పందించిన పంచాయతీ కార్యదర్శి

**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 18:**ప్రభుత్వ ధనాన్ని పొదుపుగా వినియోగించి వృధాను అరికట్టాల్సిన అధికారుల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ఉంటూ వీధి దీపాలు పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా వెలుగుతూ ఉన్నాయి. అని శుక్రవారం పెన్ పవర్ కథనంలో వచ్చిన వార్తకు సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామపంచాయతీ కార్యదర్శి రత్నం స్పందించి పంచాయతీ ఎలక్ట్రిషన్ సిబ్బందితో నిరంతరాయంగా వెలుగుతున్న విధీ దీపాలను మరమ్మతులు చేసి విద్యుత్తును వృధా కాకుండా చేసామని తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్



# ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 18:** జగ్గంపేట శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, ప్రత్తిపాడు, తుని, కాకినాడ, కాకినాడ రూరల్, మండపేట, అమలాపురం ఎమ్మెల్యేలు వరుపుల సత్య ప్రభ, యనమల దివ్య, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వేగుళ్ళ జోగేశ్వరరావు, అయితా బత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, అనంతబాబు, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, మెట్ల రమణబాబు, గుణ్ణం చంద్రమౌళి, గన్ని కృష్ణ తదితరులు హాజరై ఎమ్మెల్యే నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజవర్గం నుంచి దాదాపు 15 వేల మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. అభిమానులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే నెహ్రూకు వెండి కిరీటం పెట్టి, సాలువాతో సత్కరించి, 24క్యారెట్ బంగారు వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి గోల్డ్ ప్లేట్లు బహుకరించారు.



# విద్యను మించిన ఆయుధం మరొకటి లేదు - వాసంశెట్టి సత్యం





- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి -ఫౌండేషన్ చైర్మన్
- మహిళలతోనే మంచి సమాజం సాధ్యం

**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**విద్యను మించిన ఆయుధం మరొకటి లేదని, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు.రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో తాళ్లరేవు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వై. శ్రీదేవి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం ముగింపు, 8వ రాష్ట్రీయ పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.స్త్రీ లేనిదే సృష్టి జరగదని, కుటుంబాన్ని చక్కదిద్దడంలో మహిళలు పోషించే పాత్ర వర్ణించలేనిదని సత్యం పేర్కొన్నారు. మహిళలు ఓర్పు, సహనం కు ప్రతీకలని, అట్టి స్త్రీమూర్తులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆయన సూచించారు. బాలికలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు.దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము, అంతరిక్ష యాత్రికురాలు సునీత విలియమ్స్ లను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి తండ్రి లేని 125 మంది విద్యార్థులను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ దత్తత తీసుకొని, వారికి ఉద్యోగం వచ్చేవరకు చదువిస్తున్నా మని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సహకారంతో అనారోగ్యంతో బాధపడేవారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యం అందించేలా కృషి చేస్తున్నామ న్నారు. మంచి ఆరోగ్యపు అలవాట్లు, జీవనశైలి అలవరచు కోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చునని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ బాలికలు పోషకాహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన “కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి” అనే సందేశాన్ని స్మరించుకుని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దాని సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ మహిళలు నింగి నుంచి నేల వరకు ఎదిగి దేశాన్ని పాలించే స్థాయికి చేరుకోవడం గర్వకారణమన్నారు. ద్రౌపది ముర్ము, సునీత విలియమ్స్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తరువాత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే ప్రతిజ్ఞ చేయించారు. అనంత రం గర్భిణీ స్త్రీలకు సత్యం వాసంశెట్టి, సిడిపిఓ శ్రీదేవి తదితరులచే ఘనంగా శ్రీమంతం నిర్వహించారు. చీరలు, గాజులు, పళ్ళు అందించి దీవనలు చేశారు.బాల్య వివాహాల నిషేధం తదితర అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు సత్యం, కమిషనర్ రాజు, ఎంపీడీవో రాంబాబు, ఏఎంసీ చైర్మన్ రిష్వంత్‌రాయ్, సిడిపిఓ శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చవ్వాకుల డాక్టర్ బాబు, అన్యం శ్రీరామ్, మేడిశెట్టి సూర్యనారా యణ, ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా వైసీపీ ఎక్జిక్యూటివ్ మెంబర్ గా పల్లెల కొండలరావు



**గోకవరం, పెన్ పవర్,అక్టోబర్ 18 :** వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు
జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం , రాష్ట్ర యువజన విభాగ సెక్రటరీ తోట రాంజీ సిఫారసుతో కాకినాడ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా పల్లెల కొండలరావును నియమించడం జరిగింది.ఈ నియామకం పట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పల్లెల కొండలకు శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కు, జగ్గంపేట వైయస్సార్ పార్టీ ఇన్చార్జి తోట నరసింహంకు, రాంజీ లకు కొండలరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రపంచ ఐటీ రంగంలో విశాఖ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రణాళిక

- త్వరలో రూ.7 కోట్లలతో అనపర్తి ,బిక్కవోలు కెనాల్ రోడ్డు నిర్మాణ పనులు
- మీడియా సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణరెడ్డి



**రాజమహేంద్రవరం పెన్ పవర్ ,అక్టోబర్ 18:**
ప్రపంచ ఐటీ రంగంలో రాష్ట్రం లోని విశాఖ జిల్లాను అగ్రస్థానంలో నిలపడానికి ప్రధాని మోడీ సహకారంతో కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ ల త్రయం నిర్విరామంగా కృషి చేస్తున్నారని అనపర్తి నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్బులో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల విశాఖ నగరంలో గూగుల్ డేటా సెంటర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తద్వారా భవిష్యత్తులో 1,50,000 ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయిన్నారు. అయితే కేంద్ర ఐ టీ రంగంలో ఉన్న చట్టాన్ని సవరణ చేయడం లోను, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయడంలో చంద్రబాబు నాయుడు చేసిన కృషి ప్రశంసనీయమన్నారు .2019 24 మధ్య జగన్ హయంలో పారిశ్రామికవేత్తలను బెదిరించడంతో పరిశ్రమలు వెనక్కి పోయాయని నల్లమిల్లి జగన్ నిర్వాకాన్ని ఎండగట్టారు. రాష్ట్రానికి గూగుల్ రాకుండా చేయడానికి జగన్ ఎన్నో కుట్రలు చేశారని, గూగుల్ అంటే జగన్ కు భయమని, గూగుల్ టేక్ ఔట్ సాంకేతికతతోనే వివేకానంద చేదించడం తో ఆయన ఆ సంస్థ పై కక్ష కట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఆదానితో గూగుల్ తో ఒప్పందం జరిగినప్పటికీ గూగుల్ ని పక్కన పెట్టి గంగవరం సి పోర్టును ఆదానికి కట్టబెట్ట రన్నారు.

మాజీ ఎమ్మెల్యే కు సవాల్

నియోజకవర్గంలోని మద్యం, ఇసుక వ్యాపారాల్లో అక్రమాలు చేస్తున్నట్లు గత 15 నెలల నుండి తనను విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి వాటిని నిరూపించాలని నల్లమిల్లి సవాల్ చేశారు. ఆరోపణలు చేయడం నిరూపించమని సవాల్ చేస్తే తోక ముడవడం ఆయనకు పరిపాటిగా మారిందని ఎద్దేవా చేశారు. రాయవరంలో జరిగిన బాణాసంచా ప్రమాదంలో బాధితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వ పరంగా ఉన్న సాధ్యసాధ్యాలను పరిశీలిస్తున్నామని త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో పెద్ద ఎత్తున బాణాసంచా సామాగ్రిని నిల్వ చేయడం వెనక కుట్ర ఉందా అనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశారు. అనపర్తి బిక్కవోలు కెనాల్ రోడ్డును ఏడు కోట్ల రూపాయలు వ్యయంతో త్వరలోనే నిర్మాణం పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , తగరం సురేషు, ఆళ్ల గోవిందు తదితరులు పాల్గొన్నారు

## అడపా ఫోన్ లో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

నెహ్రూ కు భారీ చిత్రపటం బహుకరణ అడపా శ్రీనివాస్..





**పెన్ పవర్, అక్టోబర్ 18:** జగ్గంపేట ఎమ్మెల్యే మరియు తిరుమల తిరుపతి దేవస్థాన సభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదిన వేడుకలు జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి గ్రామానికి చెందిన ఆవ భూముల పోరాట యోధులు అడప శ్రీనివాస్ ఫోన్ కు వీడియో కాల్ ద్వారా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అడపా శ్రీనివాస్ వెంకటేశ్వర స్వామి భారీ చిత్రపటాని బహుకరించారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు మధ్య కేక్ కటింగ్ నిర్వహించే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంటే కేశ్వర రావు, తనకల నాగేశ్వరరావు, అడపా వీరబాబు, కట్ట వీర సూరి, మాత ప్రభు, మాతా సీతారాముడు, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రుడా చైర్మన్ బొడ్డు..





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 18:** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు రాజనగరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి జగ్గంపేటలో నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు నెహ్రూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కంటే కేశ్వర రావు, గంగిశెట్టి చంటిబాబు,శ్రీరంగపట్నం చైర్మన్ అడపా వీరబాబు, మాత ప్రభు, మాత సీతారాముడు, సొడసాని త్రిమూర్తులు, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ శక్తి నుంచి పునరుత్పాదక శక్తి వైపు ముందడుగు వేయాలి

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18**

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం లో భాగంగా సోలార్ యూనిట్ల మెగా ప్రదర్శన శనివారం త్యాగరాజు కల్యాణ మండపం లో ఏర్పాటు . చేశారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, సాంప్రదాయ శక్తి నుంచి పునరుత్పాదక శక్తి దిశగా మారడం కాలానుగుణమైన ఆవశ్యకత అని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం “సూర్యఘర్” పథకాన్ని ప్రవేశపెట్టి, సోలార్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు సబ్సిడీ అందిస్తున్నదని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ, సూపర్ జీఎస్టీ%-%సూపర్ సేవింగ్స్ పథకం ద్వారా అదనంగా 7 శాతం పన్ను తగ్గింపు పొందవచ్చన్నారు. సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ బిల్లులో గణనీయమైన ఆదా సాధ్యమవుతుందన్నారు. గతంలో నెలకు రూ.15 వేల విద్యుత్ బిల్లు చెల్లించే వినియోగదారులు ప్రస్తుతం రూ.3%-%4 వేలకే పరిమితం చేసుకున్నారని తెలిపారు. రానున్న కార్తీక మాసం పర్యావరణ పరిరక్షణ మాసమని, ప్రతి పౌరుడు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసుకుని పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. సోలార్ పరికరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలో ప్రత్యేక స్టాల్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ-2.0 సంస్కరణలు చిన్న, మధ్య తరగతి ప్రజలకు కూడా వస్తువులు అందుబాటులోకి తెచ్చేలా రూపొందించబడినవని చెప్పారు. లైట్స్, ఫ్యాన్స్, ఏసీలు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్లు, వాటర్ హీటర్లు, వాషింగ్ మెషీన్లు పునరుత్పాదక శక్తి పరికరాలపై తగ్గింపు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సోలార్ యూనిట్లు ఏర్పాటు పై వివరాలను ప్రజలకు చేరవేసేందుకు విద్యుత్ సంస్థ ఉద్యోగులు అందుబాటులో ఉంటారని సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ కే. తిలక్ కుమార్, ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల పిపిపి విధానాన్ని ఉప సంహరించాలి

రచ్చబండలో మాజీ ఎంపీ మార్గాని భరత్ డిమాండ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18 :**రాష్ట్రంలో మెడికల్ కళాశాలను ప్రైవేటు పరం చేయడానికి వీల్లేదని పిపిపి విధానాన్ని ఉప సంహరించుకునే వరకు కూటమి ప్రభుత్వంపై వైసిపి పోరాటం చేస్తుందని మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సిటీ కో ఆర్డినేటర్ మార్గాని భరత్‌రామ్ అన్నారు.పేదలకు మెరుగైన వైద్యం అందించాలని, పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు వైద్య విద్య అందించాలని సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలను నిర్మించారన్నారు.

స్థానిక భారత బొమ్మల వద్ద 28, 29, 30 డివిజన్లకు సంబంధించిన రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల వద్ద నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఇతర నాయకులు హాజరయ్యారు. మార్గాని మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. సేకరించిన సంతకాలను గవర్నర్‌కు పంపి పిపిపి విధానాన్ని ఉపసంహరించుకునేలా పోరాటం చేస్తామన్నారు. రౌతు మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు జగన్ తెచ్చిన మెడికల్ కాలేజీలను చంద్రబాబు ధనవంతులకు దోచి పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, గుర్రం గౌతమ్, పోలు విజయలక్ష్మి, దాసి వెంకట రావు, సంకిస భవానీప్రియ, కానుబోయిన సాగర్,తిరగటి దుర్గ, గణేష్, మార్గాని సురేష్, అనంతలక్ష్మి, కృష్ణవేని, అనురాధ రేగుళ్ల నాని, రోకం శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 18:** వాహనాలు అతి వేగంగా వెళ్లడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్సై వి క్రాంతి కుమార్ సూచించారు. శనివారం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ద్విచక్రాలను నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అదేవిధంగా అనుమతులు లేకుండా బాణా చంచ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్ముకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన తాత్కాలిక అనుమతితో కేటాయించిన షాపుల్లో మాత్రమే బాణాసంచా విక్రయించాలని అన్నారు .ఎక్కడైనా అనాధికారితంగా బాణా చెంచా అమ్మినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

## బూరుగుపూడి గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ.

- కూటమి నాయకులు సైకిల్ ఎక్కిప్రజలకు అవగాహన..





**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 18:** కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్ డి ఏ కూటమి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి సొసైటీ చైర్మన్ కంటె కేశ్వరరావు, జనసేన నాయకులు అడపా శ్రీనివాస్ ప్రమాణం చేస్తూ ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని ప్రతిరోజు పరిశుభ్రత గురించి నేను వేసిన ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ ఈరోజు నుండి నాతోటి వారికి కూడా వాహన కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలి కొరకు ప్రజా రవాణా వాహనాలను ఉపయోగించుట మరియు విడివిడిగా మొక్కలు నాటడం సోలార్ విద్యుత్ వినియోగం వంటి పద్ధతులపై అవగాహన కల్పించే దశగా ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ను స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని నాయకులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కంటే కేశవరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, కట్టావిర సూరి, కంటే గణపతి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేటలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 18**: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు విద్యార్థులకు నేటి స్వర్ణ ఆంధ్ర స్వఛ్ ఆంధ్ర థీమ్ క్లీన్ ఎయిర్ యొక్క లక్ష్యం పచ్చదనం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్బంగా స్వర్ణ ఆంధ్ర స్వఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా బాణాసంచా విక్రయాలు సాధించాలి



**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 18:**
నిబంధనల మేరకు బాణాసంచా విక్రయాలు సాగించాలని తాసిల్దార్ శ్రీనివాస్ ఎస్సై వెంకటేష్ సూచించారు. మండల కేంద్రమైన గంగవరంలో బాణాసంచా విక్రయాలు ఏర్పాటు చేసే స్థలాలను వారు శనివారం పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిన సదుపాయాల గురించి వ్యాపారస్తులకు వివరించారు. వారి వెంట ఏఎస్ఐ మహర్షి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు తదితరులున్నారు.

# కొండగుంటూరు అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు, వాహనాలు స్వాధీనం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్, 18 :**రాజానగరం మండలంలోని కొండగుంటూరు గ్రామ పరిధిలో, 132 కె వి బొమ్మూరు -కొండగుంటూరు హై టెన్షన్ విద్యుత్ లైన్ సమీపంలో అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంపై శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందనీ జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారీ డి ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు.

అక్రమ త్రవ్వకాలను అరికట్టేందుకు జిల్లాలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి. ఫణి భూషణ్ రెడ్డి హెచ్చరించారు. ఈ సంయుక్త తనిఖీలో జిల్లా గనులు , భూగర్భ శాఖతోపాటు ఏపీ ట్రాన్స్కో అధికారులు కూడా పాల్గొన్నారు. అక్రమ త్రవ్వకాలకు ఉపయోగిస్తున్న ఒక ప్రొక్లెయిన్, రెండు ట్రిప్పర్లు, ఒక ట్రాక్టర్లను గుర్తించామన్నారు. తనిఖీ అనంతరం యంత్రాలు, వాహనాలను సీజ్ చేయడానికి రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి తో చర్చించి తగిన చర్యలు చేపట్టినట్లు జిల్లా గనులు అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆ వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు.

ఈ తనిఖీలో జ్యోతిర్మయి (రాయల్టీ ఇన్స్పెక్టర్), శ్రీనివాస్ (సర్వేయర్) పాల్గొన్నారు. విద్యుత్ శాఖ తరఫున జి.వి. సత్యనారాయణ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎచ్ టి లైన్స్ – బొమ్మూరు), ఎన్. వెంకటేశ్వరరావు (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), జె. అచ్యుత రామయ్య (లైన్ మాన్) తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కురినాల ముత్తమ్మ అంత్యక్రియలు



నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు

**ఎటపాక, పెన్ పవర్, అక్టోబర్ 18 :**వైకాపా రాష్ట్ర నాయకులు , జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కురినాల వెంకట్ (బుజ్జి) మాతృమూర్తి ముత్తమ్మ (70) అనారోగ్యంతో శుక్రవారం సాయంత్రం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముత్తమ్మ అంత్యక్రియలు శనివారం ముగిశాయి. ఎటపాకలోని ఆమె స్వగృహంలో ఉంచిన భౌతికకాయానికి వైకాపా మండల పార్టీ నాయకులు , వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు. ఈ క్రమంలో నాయకులు కురినాల వెంకట్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



అనంతరం ఇంటి నుంచి మహాప్రస్థానం వరకు అంతియ యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో వివిధ పార్టీల నాయకులు , కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. చివరగా ఎటపాక మహాప్రస్థానంలో కుటుంబ సభ్యులు కురినాల ముత్తమ్మ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

## చట్టాలను కాపాడలేని అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకు

ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను



**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 18:**గిరిజన రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలను కాపాడలేని అధికారులు ప్రజాప్రతినిధులు ఎందుకని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ప్రశ్నించారు. శనివారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీలో ఉన్న 1/70 చట్టాన్ని చట్టాన్ని సక్రమంగా అమలు చేయవలసిన అధికారులు తుంగలో తొక్కుతున్నారని, కాపాడవలసిన ప్రజాప్రతినిధులు గిరిజనేతర్లకు అండగా ఉంటున్నారని ఆయన ఆరోపించారు. న్యాయస్థానాలు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఆదివాసీ రిజర్వేషన్ ద్వారా గెలుపొందిన ఆదివాసి ప్రజా ప్రతినిధులు చట్టాల రక్షించుకోవడంలో విఫలమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, ప్రసాద్, కంగల అబ్బాయి దొర ,కలుముల ప్రసాద్, ఏడుకొండల దొర ,హనుమంత్ రెడ్డి, సత్యనారాయణ, జోగిరాజు ,శ్రీను తదితరులు ఉన్నారు.

# దుగ్గిరాల పంచాయతీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**ఏలూరు అక్టోబర్ 18 పెన్ పవర్ :** పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా, క్లీన్ ఎయిర్,వాయు కాలుష్యం నివారణ పై ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు,కాలుష్యం వలన వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలని,పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. క్లీన్ ఎయిర్ స్వచ్ఛ గాలి థీమ్ తో దుగ్గిరాల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, మొక్కలు నాటితే సరిపోదని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగానికి, నడకకు ప్రాధాన్యతను ఇవ్వాలని దీనివలన పర్యావరణ పరిరక్షణకు, మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం అన్నారు. వాతావరణ కాలుష్యం ప్రజలు ఆరోగ్యంపై ఏటువంటి దుష్ప్రభావం ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. చిన్న చిన్న పనులకు సైకిల్ వినియోగం, ప్రతిరోజు నడక, యోగా, వ్యాయామం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పరిశ్రమలు యూనిట్లలో వాతావరణం కలుషితం కాకుండా తీసుకోవలసిన చర్యలపై ఆ యాజమాన్యాలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యర్థ పదార్థాలను కాల్చడం ద్వారా వాతావరణం కలుషితం అవుతుందన్న విషయాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సోలార్ యూనిట్లు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కట్టెలు పొయ్యి స్థానంలో ఎల్పిజి వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. దీపావళి రోజున వాతావరణం కలుషితం చేయని క్రాకర్స్ ను మాత్రమే వాడాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి గ్రామాన్ని ప్రథమ స్థానంలో ఉండేలా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దుగ్గిరాల సర్పంచ్ గుంజా క్రీస్తుమణి, గుంజా మధు ,వైస్ సర్పంచ్ చింతమనేని శివగోపాల్ , పంచాయితీ కార్యదర్శి రాజా సాయికృష్ణ , తెదేపా నాయకులు చింతమనేని సతీష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాయువులే ఆరోగ్యాన్ని సంరక్షించే కవచాలు





**-ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**

**ఏలూరు అక్టోబర్ 18 పెన్ పవర్ :** పర్యావరణ హితాన్ని కాంక్షించే ప్రతిఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. ఏలూరు నగరపాలక సంస్థ 20వ డివిజన్ నరసింహారావు పేటలో శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెలలో వచ్చే మూడో శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ఈ నెలలో క్లీన్ ఎయిర్ అనే థీమ్ను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం క్లీన్ ఎయిర్ థీమ్పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే, మేయర్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పరిశుభ్రతా సూత్రాలను పాటించేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. దానిలో భాగంగానే మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని సూచించారు. పచ్చని చెట్లే స్వచ్ఛ వాయువులను అందిస్తాయని, తద్వారా వ్యాధుల బారినపడే పరిస్థితులకు అడ్డుకట్ట పడుతుందని, వర్షపాతం పెరిగితే దానివల్ల కూడా వాయుకాలుష్యం తగ్గుముఖం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ ఏలూరును స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ప్రజల బాధ్యతాయుతమైన బాగస్వామ్యంతోనే వాయుకాలుష్యం నివారణ సాధ్యమవుతుందని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమంలో దాసరి ఆంజనేయులు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు,కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, జనసేన నాయకులు నారా శేషు, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు, టిఎన్టియుసి నాయకులు కోలపల్లి ఉమాశంకర్, ప్రభుత్వాసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాల కృష్ణయ్య, నగర ప్రముఖులు పాలడుగు రాజేంద్ర ప్రసాద్, గూడూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందించాలి





-ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్18:** ఫుడ్ పాయిజన్ కు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులందరికీ పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య చికిత్స అందించాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వైద్యులకు, ఆస్పత్రి యాజమాన్యానికి ఆదేశించారు. ఈ మేరకు మెడ్ యునైటెడ్ యాజమాన్యమైన నిర్వహాకులతో తాను మాట్లాడతానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఆస్పత్రి బిల్లుల విషయంలో ఏ ఒక్క బాధితులను ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు.
అంతకుముందు బాధితులను పేరుపేరునా పరామర్శించి ఏవిధమైన ఆందోళన చెందవద్దని మీకు నేను అండగా ఉంటుందని సంఘటన జరగడం భాదకలిగించే విషయమని మనోధైర్యం కల్పించారు. సంఘటన జరిగిన సమయం నుండి స్థానిక నాయకులకు బాదితలకు అండగా ఉండాలని సూచించానని అన్నారు. పరామర్శించిన వారిలో తహసీల్దార్ బి.చినబాబు, డిప్యూటీ ఎంపీడీఓ కె. శ్రీనివాస్, సీఐ ఆర్. భీమరాజు, ఎస్సై కె.చిరంజీవి, ఆర్ ఐ కె. ఏడుకొండలు, సర్పంచ్ నాగాబత్తుల కాంతకుమారి, రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు. పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కోఆర్డనేటర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, ఎం.పి.పి. దొమ్మేటి వెంకటేశ్వరరావు, సూరిబాబు, గూడాల ఫణి, రవణం రాము, కొర్లపాటి గోపి, మైపాలా తాతాజీ, కొర్లపాటి ఢిల్లీ, దొమ్మేటి సాయికృష్ణ, పేరాబత్తుల పెద సుబ్బరాజు, దొమ్మేటి రామారావు, వాసంశెట్టి కుమార్ కొప్పనిడి ఈశ్వరరావు, పితాని ఈశ్వరరావు, వంగా చిన్నా, మేడిది శ్రీ ను, ఉన్నారు.

## వేటమామిడిలో గ్రామసభ ముఖ్యఅతిథిగా ఐటీడీఏ పీవో...





**అడ్డతీగల, పెన్ పవర్,అక్టోబర్18:** అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో ఐటీడీఏ రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి పాల్గొన్నారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడుతూ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధికారులు సమక్షంలో పెన్షన్లు, రహదారులు, విద్యుత్ కనెక్షన్లు వంటి పలు సమస్యలను ప్రస్తావించారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు గ్రామాలకు ఒక కమ్యూనిటీ హాల్ మరియు డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.ప్రాజెక్ట్ అధికారి పాత గ్రామపంచాయతీ భవనాన్ని స్వయంగా పరిశీలించి, ఆ భవనాన్ని వెంటనే వాడుకలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ మడకం రాజమ్మ, ఎంపీపీ బి. రాఘవ, ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ. శ్రీనివాసరావు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర సైకిల్ ర్యాలీ పాల్గొన్న డిపివో శాంతామణి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 18 :** కడియం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం లో భాగంగా "క్లీన్ ఎయిర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అధ్యక్షం వహించారు. వాయు కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతామణి "స్వచ్ఛ గాలి –ఆరోగ్య జీవితం" అనే సందేశంతో మొక్కలు నాటి, విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొని వాయు కాలుష్యం నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా వారంలో కనీసం ఒక రోజు సైకిల్‌పై ఆఫీసుకు రావడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె. రమేష్, ఇంచార్జి తహసీల్దార్ ఎం. సునీల్ కుమార్, కడియం సర్పంచ్ మోసగంటి సత్యవతి, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రెడ్డి, సచివాలయ , అశా వర్కర్లు, వెలుగు , జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫస్ట్ కాకినాడ గోల్డ్ కప్ హాకీ ఇండియా ఛాంపియన్‌షిప్- 2026 ఫిబ్రవరిలో

కలెక్టర్ షణ్మోహన్‌కు బ్రోచర్ సమర్పించిన క్లబ్ ప్రతినిధులు



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 18:**
మొదటిసారిగా "కాకినాడ గోల్డ్ కప్ హాకీ ఇండియా ఛాంపియన్‌షిప్ – 2026" పోటీలు కాకినాడలో జరగనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక పోటీల నిర్వహణకు హాకీ ఇండియా అధికారిక అనుమతి ఇచ్చింది.ఈ పోటీలు కాకినాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4 నుండి 14 వరకు జరుగనున్నట్లు క్లబ్ ఫౌండర్ రవిచంద్ర తెలిపారు.
హాకీ ఇండియా ఆర్డర్లు అందిన నేపథ్యంలో రవిచంద్ర గారు జిల్లా క్రీడా అధికారి శ్రీనివాస్ కుమార్, అలాగే క్లబ్ ట్రెజరర్ మరియు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ని మర్యాద పూర్వకంగా కలిసి పోటీల బ్రోచర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, కాకినాడలో మొదటిసారిగా జాతీయ స్థాయిలో హాకీ పోటీలు జరగడం గర్వకారణమని,జిల్లా లోని క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొన్నారు.ఫిబ్రవరి 4 నుండి 14 వరకు జరిగే ఈ గోల్డ్ కప్ పోటీల్లో 12 పురుషుల జట్లు, 6 మహిళల జట్లు పాల్గొననున్నాయి. ఈ జట్లలోని ఆటగాళ్లు అంతర్జాతీయ స్థాయిలో పోటీలలో పాల్గొన్నవారే కావడం విశేషం. వారు తమ తమ డిపార్ట్‌మెంట్ల తరఫున కాకినాడలో జరిగే పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు.కాకినాడలో హాకీ క్రీడా చరిత్రలో ఇదే మొదటి గోల్డ్ కప్ ఛాంపియన్‌షిప్, దీనితో నగర క్రీడా రంగానికి కొత్త ఉత్సాహం రానుంది.

## శాంపుల్స్ సేకరించి పరీక్షలకు ప్రయోగశాలకు పంపాం

- ఫుడ్ పాయిజన్ బాధితులకు మనోధైర్యం కల్పించిన
- జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ జి.దుర్గారావు దొర





**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్18:** అంబాజీపేటలో ఫుడ్ పాయిజిన్ జరిగి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా మెడికల్ అధికారి డాక్టర్ జి.దుర్గారావు దొర శనివారం ఉదయం పరామర్శించి బాధితులకు మనోధైర్యం కల్పించారు. మాచవరంకు చెందిన బాధితులు తెలిపిన సమాచారం మేరకు అంబాజీపేటలో ఉన్న ఓ హెూటల్ నుండి ఈ నెల 15వ తేదీన తీసుకుని వచ్చి టిఫిన్ తిన్నారు. అనంతరం వారికి అనారోగ్య సమస్యలు తలెత్తడంతో 22 మంది అస్వస్థతతకు గురైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వీరిలో 18 మంది అంబాజీపేట, మరో నలుగురు అమలాపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఫుడ్ పాయిజన్ కు సంబంధించిన మూలాలను అన్వేషిస్తున్నామని ఇప్పటికే శాంపుల్స్ సేకరించామని వాటిని పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపామన్నారు. ఫుడ్ ఇనస్పెక్టర్ కూడా హెూటల్ను పరిశీలించి శాంపుల్స్ తీసుకున్నారని వీటన్నింటి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న హెూటల్ ను డీఎం %డ% హెచ్ ఓ పరిశీలించి వివరాలు సేకరించారు.

## కాకినాడ కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం..



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 18:**
ప్రతినెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కాకినాడ కలెక్టరేట్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ఎన్ రామ్మోహన్ రావు సిబ్బంది అందరితో మానవ హారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం "స్వచ్ఛమైన గాలి" నినాదంతో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. వాయు కాలుష్యం ద్వారా నేడు ప్రజ ఆరోగ్యానికి ఎంతో ముప్పు వాటిల్లుతుంద న్నారు.ప్రస్తుతం సమాజంలో వాయు కాలుష్యం మితిమీరి పోయిందని దీనిని తగ్గించేందుకు అధిక పొగను విడుదల చేసే వాహనాలు,ఫ్యాక్టరీలను నియంత్రించడంతో పాటు విరివిగా మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు ప్రతి ఒక్కరూ వాయు కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వికాస పీడీ కె లచ్చారావు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్ కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి.



**అలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** మండపేట మండలం మారేడుబాక పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శిగా పనిచేస్తున్న ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామానికి చెందిన బూసి వరప్రసాద్ బాబు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందారు. ఆయనను కపిలేశ్వరపురం మండలానికి నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. 1993లో వీడీవో గా నర్సిపట్నంలో చేరిన ఈయన ఆలమూరు, కపిలేశ్వరపురం, రావులపాలెం మండలంలో ఎక్కువగా పనిచేశారు.వీడీవో గా కపిలేశ్వరపురం మండలంలో పనిచేసిన ఈయన ఆతర్వాత మూలస్థాన అగ్రహారం, బడుగువానిలంక గ్రామాలకు (గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా(జిఇవో) పనిచేశారు.కార్యదర్శుల వ్యవస్థ ఏర్పడిన తర్వాత చింతలూరులో 2002 నుంచి 2007 వరకు పనిచేసి అనంతరం జొన్నాడలో 2007 నుంచి 2017 వరకు పనిచేశారు. 2017 నుంచి 2025 వరకు రావులపాలెం మండలం ఊబలంక పంచాయతీలో పనిచేశారు.ఇటీవల జరిగిన బదిలీలలో మారేడుబాక వెళ్లారు. పదోన్నతి పొందిన ప్రసాద్ ను పలువురు అభినందించారు.

## జనార్ధన స్వామిని దర్శించుకున్న వంటిపల్లి.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** ఆలమూరు వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్దన స్వామి ని ఆలమూరు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పర్వదినం కావడంతో వంటిపల్లి పాపారావు విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆయనకు స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అలాగే ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకర్ ఆచార్యులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. శనివారం పర్వదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

## కాజులూరు మండలంలో వివిధ వ్యక్తుల నుండి ప్రభుత్వ ఖజానాకు చలానాల ద్వారా మొత్తాల జమ

**పరిశుభ్రత, పన్నులు, ఇతర రుసుముల రూపంలో చెల్లింపులు**

**కాజులూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** కాజులూరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వ్యక్తులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు, రుసుములు, ఇతర బకాయిలను చలానాల రూపంలో జమ చేశారు. ఈ నెల అక్టోబర్ 10 మరియు 13 తేదీల్లో వివిధ చలానాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు మొత్తాలు చెల్లించినట్లు మండల అధికారులు తెలిపారు. మోగలిపాలెం గ్రామం లోని ఎన్. కృష్ణరాజు (డీ.నో. 5–87/1) రూ. 500/– మొత్తాన్ని చలానా నంబర్ 91208683472025 ద్వారా జమ చేశారు. అలాగే బందనపూడి గ్రామానికి చెందిన సాలెడి వెంకట శెట్టి రూ. 600/– లు,కాజులూరు గ్రామానికి చెందిన వట్టూరి చంద్రశేఖర రూ. 450/–లు అదే విధంగా అన్నం చంద్రన్న (డీ.నో. 6B77, ఆంధ్రా బ్యాంక్ వీధి,కాజులూరు) రూ. 450/వలనా చెల్లించా రు.ఈ మొత్తాలు ఆర్ఓ ఓ కార్యాలయం కాకినాడ (కాజులూరు మండల పరిధి) లో వాటర్ ట్యాంక్, చెరువగట్టు ప్రాంతాల పరిధిలో గల ఖజానా ఖాతాల్లో జమ చేయబడ్డాయి. స్థానిక అధికారుల ప్రకారం,ఈ చెల్లింపులు స్థానిక పన్నులు, పరిశుభ్రత రుసుములు లేదా భూభాగ సంబంధిత బకాయిలుగా చెల్లించ బడ్డాయని తెలిపారు.

## కొవ్వూరు టీడీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ లో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలను ఎమ్మెల్యే స్వీకరించి పరిష్కార దిశలో అడుగులు వేశారు. ఈ క్రమంలో కొవ్వూరు పట్టణంలోని ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను ఎమ్మెల్యే కు అందజేయడం జరిగిందని జనసేన పార్టీ కొవ్వూరు పట్టణ జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి శివ తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలోని ప్రజా సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని సూర్య భాస్కర రామ్మోహన్(చిన్ని), ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, బీజేపీ మోర్చా నాయకులు గంగ్రోతు పవన్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం నివారణకు చెట్ల పెంపకం తోనే సాధ్యం





**ఎంపీడీవో లక్ష్మణరావు**

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 18:**నేటి సమాజంలో వాయు కాలుష్య నివారణ చెట్ల పెంపకం తోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. శనివారం స్థానిక సచివాలయం వద్ద సర్పంచ్ కలుముల అక్కమ్మ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్వచ్ఛమైన గాలి అంశంతో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయు కాలుష్యం వల్ల కలిగే నష్టాలను నివారణ ఉపాయాల పై అవగాహన కల్పించారు. ఇదిలా ఉండగా మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ 2 మల్లేశ్వరరావు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు దొర ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,మాజీ ఎంపిటిసి బుల్లియమ్మ, సత్యవేణి, సత్యనారాయణమ్మ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## “పరిశుభ్రమైన గాలి -ఆరోగ్యకరమైన జీవనం”

- స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్



**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 18:**ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే “స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా ఈ నెల అక్టోబర్ థీమ్ – “పరిశుభ్రమైన గాలి” పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించ బడింది.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ప్రధాన అతిథిగా హాజరై, ప్రజా పరిషత్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు.పరిశు భ్రమైన గాలి మన ఆరోగ్యం, జీవనశైలిపై చూపే ప్రభావాన్ని వివరిస్తూ,స్థానిక స్థాయిలో గాలి నాణ్యత మెరుగుదల, కాలుష్య నివారణ, పచ్చదనం పెంపు, ప్రజారోగ్యం బలోపేతం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ,వాయు కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థిక నష్టాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని,సైక్లింగ్ మరియు నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇది ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడుతుందని అన్నారు. తరువాత కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు పరిశుభ్రమైన గాలి, పరిశుభ్ర మైన పర్యావరణం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ పరిపాలనా ధికారులు, ఏపీపీఆర్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.వి. రమేష్, అలాగే జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.ు

## కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని జిల్లా పోలీసులు ర్యాలీ







**రాజమహేంద్రవరం పెన్ పవర్, అక్టోబర్ 18 :**జిల్లా ప్రజలందరూ కాలుష్యరహిత దీపావళిని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పిలుపు ఇచ్చారు. ఈ మేరకు శనివారం జిల్లాలోని వివిధ స్కూల్స్ కాలేజ్స్ విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి కాలుష్య రహిత దీపావళి పై జిల్లా పోలీసులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, త్రీ టౌన్ సిఐ అప్పారావు, బొమ్మూరు సిఐ కాశీ విశ్వనాథ్, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి స్త్రీపై ఉంది - సిడిపిఓ వై. లక్ష్మి

- అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం




**కాకినాడ రూరల్, పెన్ పవర్ అక్టోబర్ 18:**బాల్య వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి స్త్రీపైనే ఉందని తాళ్లరేవు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వై.లక్ష్మి తెలిపారు.స్థానిక ఆంజనేయనగర్, రమణయ్యపేట ఏపీఎస్పీ బెటాలియన్ ఎదురుగా ఉన్న 173వ అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ టీచర్ ఉటా రాజేశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ,ప్రభుత్వం బాల్య వివాహాలను రద్దు చేసినప్ప టికీ మారుమూల ప్రాంతాల్లో అవగాహన లోపం వల్ల ఇంకా ఈ ఘటనలు జరుగుతున్నాయన్నారు.ఇలాంటి వివాహాలను అరికట్టే బాధ్యత ప్రతి స్త్రీ తీసుకోవాలని,సమాజంలో మార్పు స్త్రీ చేతుల ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.ఆమె కొనసాగిస్తూ, నేటి ఆధునిక సమాజంలో ఆకాశంలో సగం మహిళలే ముందంజలో ఉన్నారని, బాలికలకు చిన్ననాటి నుంచే అవగాహన, ఆత్మవిశ్వాసం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మార్తమ్మ, పద్మశ్రీ, విజయలక్ష్మి, సింహాచలం, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజల వైభవం - విశేష ఆదాయం





**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు18:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానంలో శని త్రయోదశి (ప్రదోషం) సందర్భంగా శనివారం రోజు భక్తి పారవశ్యంలో తైలాభిషేకములు, ప్రత్యేక పూజలు, అర్చనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రనలుమూలల నుండి భక్తులు భారీగా పాల్గొని స్వామి వారి కృపకటాక్షం పొందారు.
ఈ సందర్భంలో ఆలయానికి తైలాభిషేకముల ద్వారా 7లక్షల85వేల7వందలరూపాయాలు, ఆన్లైన్ పరోక్ష పూజల ద్వారా 3లక్షల94వేల400వందల రూపాయలు అన్నప్రసాదం విరాళాలుగా 75వేల95రూపాయలు సమకూరి, మొత్తం 12లక్షల55వేల195రూపాయలు ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనరు దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. భక్తుల ఆదరణతో ఆలయ వైభవం మరింత పెరుగుతోందని ఆయన అన్నారు.

## కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.



**ఎంపీడీవో ఏ రాజు.**

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**చెట్ల పెంపకంతో కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపీడీవో ఏ రాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఆలమూరులో శనివారం నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాజు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి పరిసరాలు పరిశుభ్రం చేశారు. అనంతరం వాయు కాలుష్యంపై అధికారులు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులు స్థానికులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో, పాఠశాలల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సచివాలయ సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత, చెట్ల పెంపకం, ప్రజా రవాణా వాహనాలను వినియోగించడం, సోలార్ విద్యుత్ వినియోగం, వాయు కాలుష్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, వార్డ్ సభ్యులు రామానుజుల శేషగిరిరావు, ఏపీఎం వి.ఎన్.సత్తిబాబు, కార్యదర్శి కె.మోక్షాంజలి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉడతా అప్పారావు కుటుంబానికి తుమ్మలపల్లి రమేష్ పరామర్శ.





**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 18:** సీనియర్ జర్నలిస్టు, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉడతా అప్పారావు కుటుంబానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ శనివారం పరామర్శించారు. అప్పారావు మాతృమూర్తి ఉడతా నూకాలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తుమ్మలపల్లి రమేష్ శనివారం ఉడతా అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి తమ కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడమే కాకుండా, ఉడతా నూకాలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు యల్లపు దొరబాబు, కిర్లంపూడి మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, ఎస్ ఎం సి చైర్మన్ బోండా రమణ, మాదారపు వీరబాబు, చిక్కాల కల్కి భగవాన్, నాగపోయిన శివ, బోండా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.వారితో పాటు కిర్లంపూడి సొసైటీ మాజీ చైర్మన్ చదలవాడ బాబి, ప్రత్తిపాడు సర్పంచ్ గుడాల వెంకటరత్నం, పెద్దాపురం మాజీ జెడ్పిటిసి బంగారు కృష్ణ, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ కార్యదర్శి తుమ్మల సుబ్బు, కోశాధికారి శరకణం నాగేంద్ర, ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బత్తిన సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ముద్రగడ రమేష్ , మద్రా,చిట్టిబాబు, మురా చంటిబాబు,చెప్పుల రాంబాబు,యనమల జ్యోతిబాబు, కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం గ్రామాలకు చెందిన పలువురు అప్పారావు కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ఆలమూరు జనార్ధన స్వామివారిని దర్శించుకున్న సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారిని వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానం మాజీ చైర్మన్, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, విశ్వేశ్వరి దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ భైరిశెట్టి రాంబాబు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. గోత్ర నామాలతో ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కరుటూరి దంపతులకు ఆశీర్వచనాలను అందించారు. నారద మహర్షి చేత ప్రతిష్ఠతమై, వేల సంవత్సరాల చరిత్ర కలిగి, దినదినాభివృద్ధి చెందుతూ, భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న జనార్ధన స్వామి వారి ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కరుటూరి నరసింహారావు వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్,ఈదల నల్ల బాబు, నెక్కంటి ప్రసాద్, బొబ్బా రామ సుబ్రహ్మణ్యం, చిన్నం సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ రాక రాష్ట్ర చరిత్రలో మేలిమలుపు.

**తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి దండంగి మమత.**

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**వైజాగ్ వేదికగా గూగుల్ డేటా సెంటర్ రావడం రాష్ట్ర చరిత్రలో మేలి మలుపుగా నిలుస్తుందని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి దండంగి మమత వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కోసం కంపెనీలు, పెట్టుబడులు తీసుకురావడానికి నిరంతరం శ్రమిస్తుందని ఆమె అన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మైక్రోసాఫ్ట్ కంపెనీ ని హైదరాబాద్ రప్పించి భాగ్యనగరంలో ఐటి ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని ఆమె తెలియజేశారు.నేడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గూగుల్ రాక కోసం చేసిన కృషి తో తండ్రికి తగ్గ తనయునిగా దేశ రాజకీయాల్లో పేరు ప్రతిష్టలు సంపాదించారని మమత ప్రశంసించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల కృషితో అన్ని విధాలుగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంటే చూసి ఓర్వలేక వైకాపా నాయకులు విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క పెద్ద కంపెనీ అయినా ఈ రాష్ట్రంలో కాలు మోపిందా? అని ప్రశ్నించారు. అప్పట్లో ఉన్న కంపెనీలను తరిమేసిన ఘనత జగన్ అండ్ కో కు దక్కితే నేడు అంతర్జాతీయ స్థాయి కంపెనీలన్నీ రాష్ట్రంలో పెట్టుబడులను పెడుతుంటే వైసిపి నాయకులు ఏం చేయాలో తెలియక గగ్గోలు పెడుతున్నారని, దుష్ప్రచారాలు



చేస్తున్నారని విమర్శించారు. ఒకపక్క గూగుల్ కంపెనీ రాకతో కాలుష్యం పెరిగిపోతుందని అర్థం లేని వాదనలు చేస్తున్నారని, భారతి సిమెంట్ వంటి కంపెనీలతో కాలుష్యం పెరిగిపోదా? అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ కృషితో మరిన్ని ఐటి కంపెనీలు విశాఖలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని ఆమె తెలిపారు. భవిష్యత్తులో విశాఖపట్నం రాష్ట్ర ఐటీ సెక్టార్కు కేంద్ర స్థానంగా భారతదేశంలోనే అత్యుత్తమ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. వైసిపి ప్రభుత్వం హయాంలో వైజాగ్ లో ఆ పార్టీ నాయకులు భూదందాలు అరాచకాలు చేస్తే, నేడు అదే విశాఖలో కంపెనీల వెల్లువతో యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి అంటే ఏమాత్రం ఇష్టం లేని వైసిపి నాయకులు మాత్రమే గూగుల్ రాకను స్వాగతించలేక, రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేక ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆమె అన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారని, వైసీపీ దుష్ప్రచారాలను వారెవరు నమ్మడం లేదని ఆమె అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సమాన అభివృద్ధి జరిగేలా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం ఖాయమని ఆమె వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వ ధ్యేయం పర్యావరణ పరిరక్షణ





- రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహణ

**కాకినాడ రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 18:**ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని, కాలుష్య రహిత సమాజం నిర్మాణం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు.ప్రభుత్వం చేపట్టిన “స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం లో భాగంగా కాకినాడ రూరల్ మండల అభివృద్ధి కార్యాలయం వద్ద నుండి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నానాజీ ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.అనంతరం మండల కార్యాలయం నుండి సైకిల్ పై ర్యాలీగా తరలివెళ్లి ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.తరువాత నానాజీ మాట్లాడుతూ, విదేశాల్లో తక్కువ దూర ప్రయాణాలకు సైకిల్ వినియోగించడంసాధారణమైందని, మన దేశంలోనూ అదే పద్ధతిని అనుసరించాలి అన్నారు. సైకిల్ వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, పర్యావరణాన్ని కాపాడుతుంది అని చెప్పారు.కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తోందని,త్వరలో కాలుష్య నియంత్రణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,జనసేన కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అవినీతికి వ్యతిరేకి' నూతన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:**నిత్య నూతనముగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి రెండు తెలుగు రాష్ట్రాలలో ఎడిటర్ కర్రి పూర్ణ రెడ్డి ఆధ్వర్యంలో వెలువడబోతున్న అవినీతికి వ్యతిరేకి నూతన తెలుగు దినపత్రికను శనివారం కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆయన పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన ఎడిటర్ కె పూర్ణారెడ్డిని అభినందించి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని ఎమ్మెల్యే బండారు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలకం అని అన్నారు.మీడియా రంగం చాలా ఉధృతంగా విస్తరిస్తుందనీ, పత్రికలు సాంకేతికతను అందిపుచ్చుకుని మరింత సందేశాత్మక రీతిలో ఉపయోగపడాలన్నారు.సమాజంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ సమాజం పట్ల ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. నూతనంగా ప్రారంభించిన అవినీతికి వ్యతిరేకి తెలుగు దినపత్రిక ప్రజలకు మరింత చేరువకావాలని అభిప్రాయపడ్డారు. నిజాయితీకి నిలువుటద్దముగా సామాజిక అంశాలతో ప్రజలను చైతన్యం చేసే పత్రికలు సమాజానికి ఎంతో అవసరమన్నారు.ప్రజల సమస్యలను అధికార యంత్రాంగానికి చేరవేయడంలో అవినీతికి వ్యతిరేకి పత్రిక ప్రముఖ పాత్రను పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ పవర్ రిపోర్టర్ వడ్డి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు





**కాజులూరు, అక్టోబర్ 18 పెన్ పవర్:** ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జె. రాంబాబు మాట్లాడుతూ, “మొక్కలు నాటడం వలన గాలి కాలుష్యం తగ్గి,ప్రజలకు స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యవంతమైన జీవనం లభిస్తుంది” అని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడం అవసరమని ఆయన పేర్కొన్నారు.తదుపరి కాజులూరు గ్రామంలో “మొక్కలు నాటుదాం %-% పర్యావరణాన్ని సంరక్షిద్దాం” అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి, పాల్గొన్నవారందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అలాగే ఒంటి తాడి గ్రామంలో సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 18 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పది వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,47,150, అన్నదాన విరాళాల ద్వారా రూ. 54,035, కేశ ఖండన ద్వారా రూ. 4,240 తులాభారం ద్వారా రూ. 50, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 16,845, స్వామివారి కానుక రూ. 101, మొత్తం రూ. 2,22,421 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం సుమారు మూడు వేల ఐదు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కృష్ణ, అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆరోగ్య శబ్ద, వాయు కాలుష్య రహిత దీపావళిని జరుపుకుందాం : ట్రైనీ ఎస్సై బి సురేష్




**సీతానగరం, పెన్ పవర్ అక్టోబర్ 18:**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, రాబోయే దీపావళి పండుగను ప్రశాంతంగా, శబ్ద కాలుష్యం లేకుండా జరుపుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు సీతానగరం మండలంలోని పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ట్రైనీ ఎస్సై ఆధ్వర్యంలో, జ్ఞాన నిధి విజ్ఞానికేతన్ ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి సీతానగరం పోలీస్ స్టేషన్ నుండి రఘుదేవపురం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో మానవహారం (హ్యూమన్ చెయిన్) ఏర్పాటు చేసి ప్రజలకు సందేశం అందించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై బి. సురేష్ మాట్లాడుతూ ప్రజలందరూ దీపావళి పండుగను సురక్షితంగా శబ్ద కాలుష్య రహిత దీపావళిని జరుపుకోవాలని అసలు దీపావళి అంటే చెడుపై మంచి విజయానికి చిహ్నం అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే టపకుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన గ్రీన్ క్రాకర్స్ ను వాడాలని అదేవిధంగా పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో ముందస్తు దీపావళి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 18:** మండల కేంద్రమైన ఆలమూరు శ్రీ సిద్ధార్థ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబరాలు పాఠశాల డైరెక్టర్ కే ముల్లారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై బంతి పూల మధ్య దీపాలు వెలిగించారు. పాఠశాల డైరెక్టర్ ముల్లారావు దీపావళి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. చెడుపై మంచి సాధించి విజయంకు ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. అలాగే విద్యార్థులందరూ తమ ఇంటి వద్ద తల్లిదండ్రుల పర్యవేక్షణలో తగిన జాగ్రత్తలు పాటిస్తూ బాణసంచా కాల్చి ఆనందంగా దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన నరకాసుర వధ కార్యక్రమం నిర్వహించి, చిన్నారులందరూ పాఠశాల ఆవరణలో బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీ చింతా అనురాధ జన్మదిన వేడుకలు



**అల్లవరం,పెన్ పవర్, అక్టోబర్ 18:** అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ పుట్టినరోజు సందర్భంగా అల్లవరం మండలం మొగళ్లమూరులోని క్యాంపు కార్యాలయంలో చింతా అనురాధ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ,బొమ్మి ఇజ్రాయిల్,చెల్లుబోయిన శ్రీను,జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ,జెడ్పీటీసీలు కొనుకు గౌతమి,ఎంపీపీలు ఇళ్ల శేషారావు, కొనుకు బాపూజీ, గొల్లపల్లి డేవిడ్, సంసాని నాని, మట్టపర్తి నాగేంద్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఉన్నారు

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

- మండల ప్రత్యేక అధికారి ఎం. మంగమణి.....



**నాతవరం,పెన్ పవర్ (అక్టోబర్ 18):** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఎం మంగమణి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన నాతవరంలో గల మండల పరిస్థితి కార్యాలయం ఆవరణలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎం.మంగమణి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంగమణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వలన అనేక అనర్ధాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, తోటి వారికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సేకరణ వాహనాల్లో మాత్రమే వేయాలని కోరారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థిలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, తాసిల్దార్ ఏ వేణుగోపాల్,ఎంపీడీవో ఎం సత్య శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో మూర్తి బాబు, ఏపీవో కొండాజి, ఏఓపి పార్థసారథి,పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ కు కృషి చేద్దాం

- బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు.



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 18:** గిరిజన ప్రాంతంలో హిందూ ధర్మ రక్షణ కు కృషి చేద్దాం అని బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు పేర్కొన్నారు, శనివారం హుకుంపేట మండలం గత్తుం గ్రామంలో సమర శత సేవా పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మండల ధర్మ ప్రచారక్ పాంగి ప్రభాకర్ తో కలిసి అయన పాల్గొన్నారు,అయోధ్య శ్రీ రాములవారి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను సంరక్షించుకోవాలని సూచించారు, విదేశీ వ్యామోహంలో పడి స్వధర్మాన్ని వీడ రాదని, ప్రతి హిందువు మన బంధువు అంటూ అందరూ కలిసి ఐక్యమత్యం గా ఉండాలని కోరారు,ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జిజియా బాయ్ లాగా స్త్రీ మూర్తులు అందరూ తమ పిల్లలకు హిందూ ధర్మం గురించి చిన్న నాటి నుంచే అవగాహనా కల్పించి సన్మార్గం లో నడిచేలా ప్రోత్సాహించాలన్నారు, ఈ దీపావళికి స్వదేశీ వస్తువులు వాడుతూ మన చేతి వృత్తుల వారికీ ఆసరాగా నిలబడదాం అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమం లో ఎస్ఎస్ఎఫ్ ప్రతి నిధులు భీమ్ నాయుడు, కొండబాబు, రాంబాబు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం.

**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 18**

వైస్సార్సీపీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు, అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం ఆదేశాలమేరకు హుకుంపేట మండలంలో గల మట్టం, గూడ పంచాయతీ ల లో హుకుంపేట మండల వైఎస్ఆర్ సీపీ పార్టీ అధ్యక్షులు పాంగి. అనిల్ ఆధ్వర్యంలోమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ రచ్చబండ కోటి సంతకాలు మద్దతు ఘనంగా నిర్వహించారు , (ఈ కార్యక్రమంలో, మాజీ వాణిజ్య విభాగం అధ్యక్షులు,

ఒంటుబు. శ్యాములు కోటిబాబు గూడ గ్రామ పంచాయతీ అధ్యక్షులు రేగం. సత్యారావు మట్టం గ్రామపంచాయతీ అధ్యక్షులు తిలక్, అశోక్ గద్దంగి. సూరిబాబు మరియు గ్రామపంచాయతీ గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా విక్రయాలు నిబంధనల ప్రకారం జరపాలి-తహశీల్దార్ లక్ష్మీ లావణ్య



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 18:** దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా విక్రయాలు నిబంధనల ప్రకారం జరపాలని తాళ్ళపూడి తహశీల్దార్ లక్ష్మీ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా ఆమె తాళ్లపూడి మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు తదితరులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో బాణాసంచా విక్రయాలకు ఏడు షాపులు అనుమతి పొందాయని, నిబంధనల ప్రకారం విక్రయాలు జరపాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడడం ప్రజల బాధ్యత

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 18:** ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడడం ప్రజల బాధ్యతనీ, పచ్చదనం పెంచి, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకుని, స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ ఆంధ్ర సాధనలో భాగస్వాముల మవుదామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి లు పిలుపు ఇచ్చారు. స్తానిక వీఎల్పురంలో శనివారం ఆర్ ఎమ్ సి ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "క్లీన్ ఎయిర్" థీమ్‌తో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నగర కమిషనర్ రాహుల్ మీనా, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతు, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యమని, భావితరాల భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందన్నారు. పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా స్వచ్ఛమైన గాలిని, ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చన్నారు. ప్రతి నెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో 'స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. హరిత విస్తీర్ణం పెంపుతో పాటు ప్రజా రవాణా, సౌర విద్యుత్ వినియోగం ప్రోత్సాహం వంటి చర్యల ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, ఓజోన్ పొర పరిరక్షణ ప్రతివారి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడేందుకు సామూహిక చైతన్యం అవసర మన్నారు. గ్లోబల్ వార్మింగ్ వలన పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుగడకు ముప్పు తెస్తున్నాయని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని తమ ఇంటి నుండే ప్రారంభించాలని సూచించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, . హరిత ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, నగరపాలక సంస్థ వాయు కాలుష్య నియంత్రణలో దృఢంగా అడుగులు వేస్తుందని తెలిపారు. ఇప్పటివరకు నగరంలో 4,780 మొక్కలు నాటినట్లు వివరించారు. ఈ దీపావళిని పర్యావరణహితంగా జరుపుతూ గ్రీన్ టపాసులు ఉపయోగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి. రామలింగేశ్వర్, ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, ఈఈ మదర్షా అలీ, ఏడీహెచ్ అనిత, సీఎంఎం రామలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.



## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పరిశుభ్రమైన గాలి పై విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలి

- వాయు కాలుష్యాన్ని తగ్గించి - స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలి
- ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ





**పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 18 :** స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర పరిశుభ్రమైన గాలి అనే అంశంపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడుకోవాలని ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ అన్నారు.

ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం ఈసారి పరిశుభ్రమైన గాలి అనే అంశంపై దృష్టి సారించింది. కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎం పి డి ఓ కార్యాలయం నుండి ఐటిడిఎ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడంతో పాటు పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ ?పరిశుభ్రమైన గాలి మాత్రమే కాదు.. పర్యావరణ శుద్ధి ముఖ్యం అని ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని ఒక నిర్దిష్ట ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి పరిశుభ్రమైన గాలి కాన్సెప్ట్‌తో ముందుకు వెళ్ళమని, ముఖ్యంగా మనం పీల్చే గాలి, తాగే నీరు స్వచ్ఛంగా ఉండాలనే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ?విద్యార్థులు రోడ్ల పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం ద్వారా స్థానికులలో, ముఖ్యంగా షాపుల యజమానులలో మార్పు వచ్చిందన్నారు. మనం క్లీన్ చేస్తున్నామని చూసి, షాపుల యజమానులు సైతం తమ పరిసరాలను వేగంగా శుభ్రం చేసుకుని, డస్ట్‌బిన్‌లో వ్యర్థాలను వేయడం గమనించామన్నారు. ఇలాంటి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం అన్నారు. విద్యార్థులను ఇటువంటి కార్యక్రమం భాగస్వాములు చేయడం ద్వారా వారిలో అవగాహనా పెరుగుతుందన్నారు. మీరు ఉత్సాహవంతులైన విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ కుటుంబాలలో, మీ చుట్టుపక్కల, మీరు చదువుకునే చోట్ల ఉన్న వారిలో అవగాహన కల్పించాలన్నారు. దసహాయ కలెక్టర్ సాహిత్ మాట్లాడుతూ గాలి స్వచ్ఛత కరువైతే, భవిష్యత్తులో మనం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలిథిన్ కవర్స్ వాడటం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతుంది. దీనివల్ల మన చుట్టూ ఉన్న గాలి చెడిపోతుందిని, దయచేసి ఎవరూ కూడా ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దుని. ప్లాస్టిక్ కవర్స్ వాడినట్లయితే, ఆ ప్లాస్టిక్ కవర్స్ మట్టిలో కలవడానికి చాలా రోజులు పడుతుందని, దానివల్ల మనకి స్వచ్ఛమైన గాలి అనేది దొరకదు. ?కాబట్టి ఈరోజు మనం చేసిన ఈ చిన్న ప్రయత్నం చేద్దాం మనం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఇప్పుడు నుంచి మనం ప్లాస్టిక్ కవర్స్‌ని వాడొద్దు, అలాగే స్వచ్ఛమైన గాలి ఉండేటట్టు చూసుకుందామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ?ఈ రోజు మాత్రమే కాకుండా, ప్రతిరోజు ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.

మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను స్వీకరించాలన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే కూటమి ప్రభుత్వంలో భాగమైన పవన్ కళ్యాణ్, నారా లోకేష్ గారి సహకారంతో ప్రతీ మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ?ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వాయు కాలుష్య నివారణ చర్యలు అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీనిని 'సాసా' కార్యక్రమం పేరుతో ప్రజల్లోకి తీసుకువస్తున్నారు. ఈ కార్యక్రమాలు కేవలం నిర్వహణకే పరిమితం కాకుండా ఆచరణలో కూడా ఉండెలా అందరూ ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్ డి వో ఎ%శ్%.వి.ఎస్. లోకేశ్వర రావు, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, డిఆర్డిఎ పిడి వి .మురళీ, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ , రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మరియు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు .

## మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా డి. కృష్ణమూర్తి నాయక్.

సమయానికి విధులకు హాజరుకాని ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది ఒక స్టాఫ్ నర్స్ కు సోకజ్ నోటీసులు జారీ.






**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 18:** ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పరిధి మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అకస్మికంగా తనిఖి చేసినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు.

మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందుగా అటెండెన్స్ ను మూమెంట్ రిజిస్టర్ ను పరిశీలించడం జరిగింది. వైద్యం కొరకు వచ్చిన రోగులను పరీక్షించి చికిత్సలు అందించారు. పి.హెచ్.సి కి వచ్చిన రోగులతో ముచ్చటించి గ్రామాలలో అధికంగా ప్రబలుతున్న రోగాలపై ఆరోగ్య విద్యను బోదించారు గ్రామాలలో క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటి సందర్శనలు గూర్చి, అందిస్తున్న వైద్య సేవల గూర్చి రోగులకు అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి లో ఉన్న అన్ని వార్డులను మరియు ప్రసూతి గదిని క్షుణ్ణంగా పరిశీలించి అపరిశుభ్రంగా ఉండటంతో సంబందిత సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసారు. కేటాయించిన బాధ్యతలు విధిగా నిర్వర్తించాలని విధులపై నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యర్థాలను మరియు కాలం చెల్లిన మందులను కేటాయించిన ప్రదేశంలోనే ఖననం చేయాలని అన్నారు. సమయానికి విధులకు హాజరుకాని ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది మరియు ఒక స్టాఫ్ నర్స్ కు షోకాజ్ నోటిసు జారీచేయడం జరిగింది. అనంతరం ల్యాబ్ ను పరిశీలించి రోజువారిగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు నమోదైన మలేరియా కేసుల వివరాలను, మలేరియా రోగులకు అందించిన చికిత్స గూర్చి అడిగి తెలుసుకున్నారు అన్ని రికార్డులను పరిశీలించారు. జ్వర లక్షణములతో వచ్చే రోగులకు జరుపు మలేరియా నిర్ధారణ రక్తపూతల నమోదు రికార్డును (యం.ఎఫ్ - 2) సక్రమంగా నిర్వహించని ల్యాబ్ టెక్నీషియన్స్ ను మందలించడం జరిగింది. పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు మలేరియా, డయేరియా మరియు ఇతర వ్యాధుల అత్యవసర మందులు, అన్నిరకాల వ్యాక్సిన్ లు కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్ లను ముందస్తు ఇండేంట్లను పంపి సరిపడా మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్ట్ కు సూచించడం జరిగింది.

అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న 64 పి.హెచ్.సిలను త్వరలో సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటానని అందుకు పరిధి వైద్యాధికారులు మరియు సిబ్బంది సమిష్టిగా కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నారు. ఈ కార్యాక్రమంలో పి.హెచ్.సి మినుములూరు సిబ్బంది పాల్గున్నారు.

# ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి.. రషీద్ ఖాన్ PSL ను బాయ్‌కాట్ చేస్తున్నాడా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ముగ్గురు ఆఫ్ఘాన్ క్రికెటర్ల మృతి పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య మరింత ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరు దేశాల సైన్యాలు ఒకవైపు పోరాడుతుంటే.. ఇప్పుడు క్రికెట్ పైన కూడా యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్ తో నవంబర్ లో ఉన్న ట్రై సీరీస్ ను రద్దు చేసుకుంటున్నట్లు ఆఫ్ఘాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. తమ దేశ ఆటగాళ్ల మృతిపై ఆఫ్ఘాన్ క్రికెటర్లు సీరియస్ గా ఉన్నారు. అయితే కెప్టెన్న రషీద్ ఖాన్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నిజంగా రషీద్ ఖాన్ పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడా..? ఈ ఆఫ్ఘాన్ కెప్టెన్ ఇచ్చిన సంకేతం ఏంటో తెలుసుకుందాం. ఇండియాలో ఐపీఎల్ ఎలాగో పాకిస్తాన్ లో పాకిస్తాన్ సూపర్ లీగ్ ) ఉంటుంది. ఈ లీగ్ లో ఇండియా ఆడకపోయినా కొన్ని దేశాల ప్లేయర్లు ఆడుతుంటారు. అయితే ఈ సారి పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేయనున్నట్లు సంకేతాలిచ్చాడు రషీద్ ఖాన్. తన ఎక్స్ (ట్విట్టర్) ప్లాట్ ఫామ్ బయో నుంచిPSL ఫ్రాంఛైజీ పేరు తొలగించడం హాట్ టాపిక్ గా మారింది. లాహోర్ ఖలందర్స్ ఫ్రాంఛైజీలో సభ్యుడిగా ఉన్న రషీద్ ఖాన్.. దాన్ని తన బయో నుంచి తొలగించిన న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పాకిస్తాన్ ఏరియల్ స్ట్రైక్ లో ముగ్గురు లోకల్ క్రికెటర్లతో పాటు ఐదు మంది పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. బోర్డర్ లో పక్టిక ప్రావిన్స్

సమీపంలో జరిగిన ఈ దాడిలో కబీర్, సిగ్బతుల్లా, హరూన్ అనే క్రికెటర్లు షరానా లో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి వస్తుండగా దాడి జరిగింది. పాక్ దాడిపై పిరికిపంద చర్యగా ఆగ్రహించిన రషీద్ ఖాన్.. లేటెస్టుగా లాహోర్ ఖాలండర్స్ ను బయో నుంచి డిలీట్ చేయడం.. పీఎస్ఎల్ ను బాయ్ కాట్ చేస్తున్నాడనే రూమర్స్ కు కారణమయ్యింది. ఇప్పటికే ట్రై సీరీస్ ను రద్దు చేస్తున్నట్లు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అయితే సీరీస్ యదావిధిగా కొనసాగుతుందని పాక్ క్రికెట్ బోర్డు అనౌన్స్ చేసింది. నవంబర్ లో ఈ సీరీస్ జరుగుతుందో లేదో చూడాలి.

## గిల్?ను చూస్తే భయమేస్తోంది.. టీ20 కెప్టెన్సీ లాగేసుకుంటాడేమో..!

# సూర్య కుమార్ యాదవ్ కామెంట్స్ వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇప్పుడంతా శుభ్?మన్ గిల్ ఎరా నడుస్తోంది. వన్డే, టెస్టు కెప్టెన్సీ బాధ్యాతలు చేపట్టాక ఇండియాకు ఒక ధోనీ, ఒక రోహిత్ తరహాలో.. మరో లాంగ్ స్టాండింగ్ కెప్టెన్ దొరికాడని ఇప్పటికే క్రికెట్ కమ్యూనిటీలో చర్చ జరుగుతోంది. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించి గిల్ గుకు బాధ్యతలు అప్పగించడం వెనుక.. టీమిండియా సారథ్యం బాధ్యతలు పూర్తిగా గిల్ చేతికి వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో సాటి క్రికెటర్లు గిల్ ను చూసి అభద్రతాభావానికి గురవుతున్నారేమో అనుకునేలా సూర్యకుమార్ యాదవ్ చేసిన కామెంట్స్ చర్చకు దారితీశాయి.

అవును.. సూర్య కుమార్ సరదాగా అన్నాడో లేక మనసులో మాట బయటపెట్టాడో కానీ.. ఈ టీ20 కెప్టెన్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇప్పటికే వన్డే, టెస్టు కెప్టెన్సీ పగ్గాలు గిల్ చేతికి వెళ్లాయి. టీ20 కెప్టెన్సీ కూడా నా నుంచి లాగేసుకుంటాడేమో అనే భయం నాలో మొదలైంది.. అంటూ సూర్య అనటం షాకింగ్ కు గురిచేసింది. నేను అబాద్ధం చెప్పడం లేదు. ప్రతి ఒక్కరిలో భయం ఉంటుంది. నాలో కూడా ఆ ఫియర్ ఉన్న మాట నిజం. అయితే ఆ ఫియర్ నన్ను మరింత మోటివేట్ చేసేలా ఉంది కానీ.. ఈర్ష్య పడే ఫియర్ కాదని అన్నాడు. గిల్ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ కావడం సంతోషంగా ఉంది. మా ఇద్దరి మధ్య ఫీల్డ్ లో మంచి సాంగత్యం ఉంటుంది. గిల్ ఎదుగుదల నన్ను మోటివేట్ చేస్తుంది.. అంటూ చెప్పుకొచ్చాడు సూర్య. ఇలాంటి పరిస్థితులకు కామన్.. నేను ఫస్ట్ మ్యాచ్ ఏం ఆడట్లేదు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. మరింత హార్డ్ వర్క్ చేయడానికి ప్రయత్నిస్తా. జట్టు కోసం కష్టపడటం.. అందుకోసం సిన్సియర్ గా పనిచేసుకుంటూ వెళ్లడమే నా పని.. అంటూ తన మనసులోని మాట బయటపెట్టాడు.

# నేటి నుంచి టీమిండియా-ఆసీస్ వన్డే సిరీస్... ట్రోఫీతో కెప్టెన్ల పోజులు



**భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్**

**పెర్త్ వేదికగా జరగనున్న తొలి మ్యాచ్**

**ఇరు జట్లకు కొత్త కెప్టెన్లు**

**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వన్డే సిరీస్‌కు రంగం సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భాగంగా తొలి వన్డే రేపు (అక్టోబర్ 19, ఆదివారం) పెర్త్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్ కోసం ఇరు జట్లను కొత్త కెప్టెన్లు నడిపిస్తుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీమిండియాకు యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ సారథ్యం వహిస్తుండగా, ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ నాయకత్వం వహిస్తున్నారు.తొలి వన్డేకు ముందు ఇరు జట్ల కెప్టెన్లు శుభ్‌మన్ గిల్, మిచెల్ మార్ష్ శనివారం నాడు సిరీస్ ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చారు. ఈ సిరీస్‌లోని మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి.

**సిరీస్ పూర్తి షెడ్యూల్**

తొలి వన్డే: అక్టోబర్ 19, ఆదివారం – పెర్త్ స్టేడియం, పెర్త్
రెండో వన్డే: అక్టోబర్ 23, గురువారం – అడిలైడ్ ఓవల్, అడిలైడ్
మూడో వన్డే: అక్టోబర్ 25, శనివారం – సిడ్నీ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ

‘సీతారామం’ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో ‘సీత’గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్. తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకుపోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది.రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. “దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్” అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది. ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు.మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది.‘కుంకుమ్ భాగ్య’



వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది. ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, ‘సీతారామం’ ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన ‘హాయ్ నాన్న’తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.

హిందీలో ‘పూజా మేరీ జాన్’, ‘సన్ ఆఫ్ సర్దార్ 2’ వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది. ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.



త్రిధా చౌదరి ఫ్యాషన్‌ని చాలా శ్రమ లేకుండా చేస్తుంది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com